ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు, మండలాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 12 జూన్ 2026 | సంపుటి: 28 సంచిక: 72
Friday 12 June 2026 | Vol.No 28 Issue No .72
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగం
- తెలంగాణకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ



- రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి
- మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి
- వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సీఎం చర్చలు
- ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ,జూన్11 : దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి మిగతా 2లో..

## నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

- సుప్రీం కోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్
- నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం



మిగతా 2లో..

## ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

- 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జన్నార్



హైదరాబాద్,జూన్11 : గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ మిగతా 2లో..

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల




మిగతా 2లో..

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



మిగతా 2లో..

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

- దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా
- విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు



సిద్దిపేట,జూన్11 : సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. మిగతా 2లో..

## అద్దె భవనాలకు ఇక స్వస్తి

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్,జూన్11 : రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు మిగతా 2లో..

## గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

- అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యే లక్ష్యం
- డిగ్రీ కళాశాలలకు యూజీసీ స్కేలు
- కొత్త కోర్సులు, 9 కొత్త సీఓఈలు, ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సాయం
- టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ మూడో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



హైదరాబాద్,జూన్11 : సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక మిగతా 2లో..

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ,జూన్11 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ మిగతా 2లో..

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

- ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం
- తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ
- రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం
- నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత



నల్గొండ,జూన్11 : తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా మిగతా 2లో..

## ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

- రసాయన పంటలతో రకరకాల రోగాలు
- రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూన్11 : దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మిగతా 2లో..




## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం


- అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం
- వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పుకోదు
- జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి
- మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు
- వందకోట్ల ప్రజాధనంతో సిఎం సొంతిల్లు నిర్మాణం
- మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు



హైదరాబాద్,జూన్11 : ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ మిగతా 2లో..

## పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

- కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ
- విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్
- వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'
- నీతి ఆయోగ్ భేటీలో సిఎం చంద్రబాబు వెల్లడి



న్యూఢిల్లీ,జూన్11 : పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. మిగతా 2లో..

## డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిందే

- అన్యాయన్ని ప్రశ్నించే వారంతా కాక్రోచ్‌లే
- మరోమారు విమర్శలు గుప్పించిన జగన్



అమరావతి,జూన్11 :డీఎస్సీ నియామకాల అంశంపై మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మరోసారి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డీఎస్సీ అభ్యర్థులు యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని, వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల యువత నష్టపోతే ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జగన్ మాట్లాడుతూ.. 'ఎవరైనా మమ్మల్ని కాక్రోచ్ మిగతా 2లో..

## ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷–లలెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు.

## పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

పేదరిక నిర్మూలన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిందే

పార్టీ అని పిలుస్తారా లేదా అనేది పక్కన పెడితే.. డీఎస్సీ అభ్యర్థులు యువకులు. వారి భవిష్యత్తు, వారి ఉద్యోగ అవకాశాల గురించి మాట్లాడుతున్నాం. వారికి న్యాయం చేయకపోతే ప్రభుత్వం తన బాధ్యతను ఎలా నిర్వర్తించినట్లు అవుతుంది' అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు. యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ హక్కుల కోసం గళమెత్తడం సహజమని పేర్కొన్నారు. ప్రస్తుతం తరచూ ప్రస్తావనలోకి వస్తున్న 'జెన్ జీ' యువత కూడా ఈ వ్యవస్థలో భాగమేనని.. వారి ఆశయాలు, ఆకాంక్షలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని వ్యాఖ్యానించారు. 'యువత కలలను, ఆశలను నలిపేస్తే కోట్లాది మంది ప్రజలు ఒకేసారి బయటకు వస్తారు. వారిని ఎవరైనా కాక్రోచ్‌లు అని పిలిస్తే, న్యాయం కోసం పోరాడే వారందరూ కాక్రోచ్‌లే అవుతారు. అలాంటి పోరాటంలో నేను కూడా వారిలో ఒకడిని' అని జగన్ అన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, యువతకు అన్యాయం జరిగితే మౌనంగా ఉండబోమని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అభ్యర్థుల సందేహాలకు సమాధానాలు ఇవ్వాలని, వారి భవిష్యత్తుతో ఆటలాడకూడదని సూచించారు. డీఎస్సీ అవకతవకలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దగా పడ్డ ప్రతి వర్గాన్ని కలుపుకుని ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం డీఎస్సీ నియామకాలపై రాష్ట్రంలో కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

న్యూఢిల్లీ,జూన్11 : మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శు క్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షిపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జిగా ఉన్నారు.

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్–6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్– 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్–2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

**● రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి**

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్–2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్‌ఎండీఏ మాస్టర్ ఎ÷–లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ల్గ÷దరాబాద్?అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం–2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు. తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు.

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం. సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం. భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు స్జబెక్ట్ నిపుణులను నియమించడం. క్రీడలు, వృత్తి విద్య అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కోచ్‌లు, వొకేషనల్ లెక్చరర్ల సేవలను కొనసాగించడం.డిగ్రీ విద్యార్థుల్లో విద్యా ఏకాగ్రత పెంపు కోసం మొబైల్ ఫోన్ వినియోగంపై అమలులో ఉన్న నిబంధనలను కొనసాగించడం. విద్యార్థుల పోషకాహార ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానాన్ని అమలు చేయడం. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు ఆమోదం. 133 విద్యాసంస్థలకు సొంత భవనాలు రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానించింది. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయి విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాల విస్తరణ, సాంకేతిక విద్య ప్రోత్సాహానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, బోర్డు ఆఫ్ గవర్నర్ కౌన్సెల్ సభ్యులు ప్రొఫెసర్ కాశీం,టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, ÷ఉ÷చిఖీఇఎ÷ూ కార్యదర్శి సీతాలక్ష్మి, టీజీఆర్ఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ జి. ఉషారాణి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అభిలాష అభినవ్, ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఓఎస్డీ వై.జె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్11 : తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తమ మార్క్స్ మెమోను సులువుగా చెక్ చేసుకోవచ్చు.

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

సిద్దిపేట,జూన్11 : రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు _న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

## అద్దె భవనాలకు ఇక స్వస్తి

అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷–దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు.

అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్–మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

# సంపాదకీయం

## మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ !

మామూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యథేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాలీపాద సోరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు.

టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.

## చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
**-వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి**
**-మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**



జగిత్యాల, జూన్ 11 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఇళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి: జిల్లా కలెక్టర్




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11:విజన్ ఆంధ్ర.. 2వ విడత ఇందిరమ్మ ఇళ్ళ కొరకు, ూ1 జాబితాలో గుడిసెలు కలిగిన వారి ఇళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కే.హరిత అన్నారు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ కలిసి జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు వీూలు, సెర్ప్ ుూవీ, జు+ూ ుూలు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2వ విడత ఇందిరమ్మ ఇళ్ళు, ఇంకుడు గుంతల నిర్మాణం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే గ్రామ సచివాలయ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణంపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన ూ1 జాబితాలో గల గుడిసెలు ఉన్న వారి ఇళ్ళ దగ్గరకు వెళ్ళి, వారి సామాజిక-ఆర్థిక స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలి. అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమోదు చేసి, జాబితాను సిద్ధం చేయాలి. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు, మహిళా సంఘాల సభ్యుల సహకారం కూడా తీసుకోవాలిప్రాథమిక సౌకర్యాల కల్పన:లిలి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరా మరియు ఇంటింటికీ నీటి కనెక్షన్లు ఉండేలా చర్యలు చేపట్టాలిఇంకుడు గుంతల నిర్మాణం:లిలి ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలిఉపాధి హామీ పనులు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పాఠశాలల ప్రహరీ గోడలు, గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేయాలని ఆదేశించారుఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ( దత్తరావు, జిల్లా గ్రామీణ నిధుల సంస్థ (ఐ=ఐూ)ూణ ప్రకాష్ రావు, హౌసింగ్ EE, DEE\T, AEE\T, MPDO\T, MPO\T, APవీలు మరియు ుూలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పల్స్ పోలియో, నూలిపురుగుల నివారణ (డీవార్మింగ్) కార్యక్రమాలను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11: విజన్ ఆంధ్ర ఈనెల 28న నిర్వహించబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని, జూలై 13న జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చేపట్టే నూలిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ భవన సముదాయ సమావేశ మందిరంలో జాతీయ పల్స్ పోలియో మరియు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ పల్స్ పోలియో దినోత్సవము సందర్భంగా ఈ నెల 28వ తేదీన 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో వ్యాక్సిన్ (పోలియో చుక్కలు) అందించాలని అన్నారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 సంవత్సరాల లోపు పిల్లలు 46 వేల 516 మంది ఉన్నారని, వారి కోసం జిల్లావ్యాప్తంగా 670 పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణాల్లో ఉండే పిల్లల కోసం బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో సుమారు 18 మొబైల్ వ్యాక్సినేషన్ కేంద్రాలను (సంచార బూత్‌లు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 28వ తేదీన పోలియో బూత్‌లలో చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లల కోసం, జూన్ 29 మరియు 30 తేదీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు.దేవిధంగా, జూలై 13న నిర్వహించబోయే జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు మరియు యువత అందరికీ నూలిపురుగుల నివారణ (అల్బెండజోల్) మాత్రలను అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఈ వయస్సు వర్గం వారు మొత్తం 1 లక్ష 67 వేల 702 మంది ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ అన్ని ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి ఈ రెండు బృహత్తర కార్యక్రమాలను జిల్లాలో వంద శాతం విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ూం+ (మహిళా స్వయం సహాయక సంఘాల) మహిళల సహకారం తీసుకోవాలని, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో డప్పు చాటింపు, మైక్ అనౌన్స్‌మెంట్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు గారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం , వివిధ సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్‌సీసీ విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ దుష్ప్రభావాలపై అవగాహన

**-పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం**
**-ప్రాంతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనక జ్యోతి**




గోదావరిఖని జూన్-11(విజన్ ఆంధ్ర)99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం,రామగుండం ఆధ్వర్యంలోపర్యావరణ పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రాంతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనక జ్యోతి తెలిపారు.గురువారం గోదావరిఖనిలోని జ్యోతినగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా భూమి, నీటి వనరులు, జీవ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని వివరించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ. కనకజ్యోతి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు పాటించాల్సిన నియమాలు, అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల చేత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి, పర్యావరణహితమైన బయో-డిగ్రేడబుల్ వస్తువులను ఉపయోగించడం ద్వారా ప్రకృతిని సంరక్షించవచ్చని ఆమె సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఎన్.సి.సి కో-ఆర్డినేటర్ తిరుపతి, ఎన్.జి.సి కో-ఆర్డినేటర్ అంజన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది

**- ఏఐ సాంకేతికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలి**
**- సాంకేతిక పరిజ్ఞానంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలి**
**- శిక్షణలను సద్వినియోగం చేసుకుని పనిలో ప్రతిఫలింపజేయాలి**
**- ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలి**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




సూర్యాపేట జూన్ 11:(విజన్ ఆంధ్ర) : ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏఐ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు పరిమితంగా కాకుండా, అందులో నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింపజేయాలని అన్నారు.ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమాలకు సమయపాలనతో హాజరై, పూర్తి స్థాయిలో పాల్గొనాలని, నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, మాస్టర్ ట్రైనర్స్ వాసుదేవన్ నటరాజన్ దేవరాజ్, రాహుల్, జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి సంబంధిత అధికారులు,అన్నీ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం వచ్చినా సూర్యాపేటలో దొరల రాజ్యం

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్..**




సూర్యాపేట జూన్ 11:(విజన్ ఆంధ్ర) : స్వాతంత్ర్యం వచ్చినా సూర్యాపేటలో దొరల రాజ్యంకొనసాగుతోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ విమర్శించారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు మున్సిపాలిటీ అనుమతులతో ఇళ్లు నిర్మించుకుని పదేళ్లకు పైగా నివసిస్తున్న వెంచర్ల లో అక్రమ పద్ధతుల్లో డాక్యుమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.వరంగల్ లో జరిగిన ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, సూర్యాపేటలో కూడా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా దొరలు అధికారిక పదవులు లేకపోయినా పాలనను తమ చుట్టూ తిప్పుకుంటూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేటలో పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు దొరల ఆధిపత్యానికి బలి కావద్దని పిలుపునిచ్చారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ వ్యవస్థలు సామాన్య ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాలని, కొందరి ప్రయోజనాల కోసం కాకుండా ఉండాలని సూచించారు.ఇటీవల వజ్ర హోమ్స్,వీవీఎన్ ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో చట్టబద్ధంగా మున్సిపాలిటీకి ఇవ్వాల్సిన పార్కు స్థలాలను అక్రమ పద్ధతుల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో అక్కడ నివసిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ అంశాలపై సూర్యాపేట మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే భవిష్యత్తులో జరిగే అక్రమాలకు సంబంధిత అధికారులు కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.జూలై 5న భువనగిరిలో నిర్వహించే సభను విజయవంతం చేసి సామాన్యులకు రాజకీయ అధికారం దక్కేలా కృషి చేయాలని కోరారు.సోషల్ మీడియా ద్వారా ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి లక్షలాది మందికి చేరవేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, మహిళ అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన వ్యవసాయ శాఖ అధికారిగా బి రవీందర్ సింగ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 11, (విజన్ ఆంధ్ర) నూతన జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా బి.రవీందర్ సింగ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, వ్యవసాయ శాఖ కార్యకలాపాలను పారదర్శకతతో, సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శ్రీదర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సీటు చోరీకి బీజేపీ కుట్ర

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కమలం పార్టీ: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క.



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 విజన్ ఆంధ్ర. : మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విమర్శించారు. ప్రజల మద్దతుతో గెలవలేని బీజేపీ రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకుని రాజ్యసభ సీటు చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటు చోరీకి ప్రయత్నించిన బీజేపీ, ఇప్పుడు సీటు చోరీకి తెగబడిందన్నారు. మీనాక్షి నటరాజన్ వంటి మహిళా నాయకురాలికి పోటీ చేసే అవకాశాన్ని దూరం చేయడం మహిళల రాజకీయ హక్కులను కాలరాయడమేనని సుగుణక్క అన్నారు. మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడే బీజేపీ, ఆచరణలో మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఈ చర్యను ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- **మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో మెదక్ ఎస్పీ ఆదేశాలు**
- **CCTNS డేటా నవీకరణలో నిర్లక్ష్యానికి తావులేదు**
- **సైబర్ మోసాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి**
- **డయల్-100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి**
- **మెదక్ జిల్లా ఎస్పీ, డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



మెదక్ బ్యూరో (విజన్ ఆంధ్ర ): మెదక్ జిల్లాలో నమోదవుతున్న వివిధ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయన జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, మిస్సింగ్ కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యంతో చేపట్టి, అదృశ్యమైన వారి ఆచూకీ త్వరితగతిన గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ/ఎస్టీ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావు లేకుండా చట్టపరమైన గడువుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని పేర్కొన్నారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (CCTNS) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సకాలంలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రానున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసి ఎక్కువ సంఖ్యలో కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎన్సీఆర్పీ (NCRP) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఫేక్ నెంబర్ ప్లేట్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందేలా ప్రతి కాల్‌ను అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారుఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, రంగా కృష్ణ, సైదా, మహేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతన పరికరాలను ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ (విజన్ ఆంధ్ర ): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.?కమిషనరేట్ వాహనాల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు గాను రూపొందించిన 'టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్' మరియు 3 హెచ్.పి కంప్రెషర్‌తో కూడిన టైర్ చేంజర్ టూల్'లను సీపీ పరిశీలించి,వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు.?సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వు విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సిరిసిల్ల అర్బన్ పీహెచ్‌సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

**-వ్యాక్సిన్ గది, మందుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్ గరిమ**

**-వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి**

**- మెరుగైన సేవలు అందించాలి: గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో):ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సిరిసిల్లలోని సుందరయ్య నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ముందుగా ఓపీ విభాగాన్ని సందర్శించి రోగుల నమోదు వివరాలు పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి వారి హాజరుపై ఆరా తీశారు. ఏఎన్సీ నమోదులు, ఎన్సీడీ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ నిల్వ గది, మందుల లభ్యత, నిర్వహణ తీరును కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని, గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సబ్ సెంటర్లలో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎన్సీడీ స్క్రీనింగ్ పరీక్షలను విస్తృతంగా నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మెదక్ ఖి ల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ బ్యూరో (విజన్ ఆంధ్ర ): మెదక్ ఖి ల్లాకు దేశ స్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.. ప్రజాపాలనప్రగతిప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.. మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు.. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.. అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు... మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు

# ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

## -జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్స్ పెంచడానికి ప్రిన్సిపాళ్ళు కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రిన్సిపాల్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్య డైరెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి ప్రిన్సిపాళ్ళ ఉపన్యాసకులతో సమన్వయం చేసుకుని ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని అన్నారు. ప్రతి జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం డైరెక్టర్ నిధులు విడుదల చేశారని తెలిపారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్ బోధన నిర్వహించాలని, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఎప్సెట్, నీట్, జె ఈ ఈ ఆన్లైన్ శిక్షణ ఇస్తామన్నారు. వెంటనే స్టడీ హౌర్స్ ప్రారంభించాలన్నారు. అనంతరం జిల్లా ఇంటర్ విద్యాధికారి కళాశాలల్లో నెలకొన్న సమస్యలపై ప్రిన్సిపాళ్లతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాళ్ళు రూపాలక్ష్మి . నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, సురేశ్వర స్వామి, నర్సిములు,స్వర్ణ లత, రోజరాణి,శ్రీనివాస్, ఉపన్యాసకులు శ్యామ్ రాజ్, రాఘవేందర్ గౌడ్, నరహరి అనంతరం ఆఫీస్ సిబ్బంది వినోద్, సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు


**దక్షిణ కోస్ట్ రైల్వే**
విశాఖపట్నం
Follow us on X@SCoRailway

**టెండర్ నోటీస్ నెం. జిటీఎల్-ఇఎం-15& 19-2026-27 తేది 09.06.2026**

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ /మెయింటెనెన్స్ / గుంతకల్ వారు క్రింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

**టెండరు నెం:** జిటీఎల్-ఇఎం-15-2026-27. **పని పేరు:** గుంతకల్ డివిజన్ - ధర్మవరం - వంటగది, భోజనశాల, వినోదం మొదలైన సౌకర్యాలతో పాటు 30 పడకల సామర్థ్యం గల టీటీఇ విశ్రాంతి గృహం ప్రతిపాదిత నిర్మాణానికి విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ. 44,21,636.31.

**ముగింపు తేది మరియు సమయం: 01-07-2026న 15.00 గం.లకు**

**టెండరు నెం:** జిటీఎల్-ఇఎం-19-2026-27. **పని పేరు:** జిటీఎల్ డివిజన్: డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్ పరికరాలకు ఎర్తింగ్ ఏర్పాట్లను కల్పించడం మరియు ఇప్పటికే ఉన్న ఎర్త్ పిట్‌లను తగిన విధంగా మెరుగుపరచడం లేదా భర్తీ చేయడం. **సుమారు విలువ:** రూ. 93,32,473.9.

**ముగింపు తేది మరియు సమయం: 30-06-2026న 15.00 గం.లకు**

టెండర్ దాఖలు మరియు ఇతర వివరాల కోసం https://www.ireps.gov.inలో లాగిన్‌కండి. టెండర్‌కు సంబంధించిన ఏదైనా సవరణ ఉంటే, అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయింటెనెన్స్, గుంతకల్**

**నెం. జిఎస్‌టి/ డబ్ల్యు.496/ టెండర్లు తేది 09.06.2026 ఇ-టెండరు నోటీస్ ఇ-టెండరు నోటీస్ నెం. 496/డిఆర్ఎం/డబ్ల్యు/జిఎస్‌టి**

ఈ కింద పేర్కొన్న పనుల కోసం **03.07.2026న 15:30** గంటల వరకు ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నాను.

**క్ర.సం.:1, టెండర్ ఐడి:** 2865. ఎస్ఆర్. డిఇఎన్ సెక్షన్: నార్త్. **పని వివరణ:** ఎస్‌డబ్ల్యు1: డిఇఎన్/నార్త్ సెక్షన్‌లో ఆర్‌యుబిఎస్ లో మెరుగుదలలు. ఎస్‌డబ్ల్యు2: డిఇఎన్/నార్త్ సెక్షన్‌లో ఆర్‌యుబిఎస్‌ల వద్ద డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు, పంపింగ్ మరియు పూడిక తొలగింపు పనులు. **సుమారు విలువ: రూ.** 23878161/-. **ఇఎండి: రూ.** 477600/-.

1. ఇ-బిడ్లు ఆన్‌లైన్‌లో దాఖలుకు చివరి తేదీ: **03.07.2026న** 15.30 గం.లకు. వివరమైన సమాచారం కోసం www.irps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. 2. తదుపరి సమాచారం లేదా సవరణలు ఏవైనా ఉంటే, అవి www.irps.gov.in ఇ-పోర్టల్ ద్వారా తెలియ జేయబడతాయి.


**డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు**

SCoR-A022

**తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కోసం మరియు టెండర్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి https://www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.**


# నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

## -జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉచిత స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి, ఐటీ వృత్తి విద్య శిక్షణ అందించేందుకు అర్హులైన ప్రభుత్వ, ప్రైవేట్ శిక్షణా సంస్థల నుండి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం సుధీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ గుర్తింపు పొందిన సంస్థల ద్వారా ప్రస్తుత మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వబడుతుందని, దీని ద్వారా మైనారిటీ యువతకు మెరుగైన ఉపాధి లేదా స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను 15 జూన్ 2026 సాయంత్రం 5:00 గంటల లోపు అందజేయాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం) లోని గది సంఖ్య ం-16 లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలి. ఈ ప్రతిపాదనలతో పాటు సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ లేదా ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నంబర్ మరియు తప్పనిసరిగా ఉండాల్సిన అనుబంధ ధృవీకరణ పత్రాన్ని జతచేయాలి. వీటితో పాటు గత మూడు ఆర్థిక సంవత్సరాల ఆదాయపు పన్ను రిటర్నులు, ఆడిట్ నివేదికలు, గత మూడేళ్లలో అందించిన శిక్షణా పనితీరుపై సంబంధిత కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు జారీ చేసిన కోర్సు పూర్తి సర్టిఫికెట్లు లేదా వర్క్ ఆర్డర్లను సమర్పించాల్సి ఉంటుంది. అలాగే శిక్షణ నాణ్యతను ధృవీకరించే థర్డ్ పార్టీ తనిఖీ నివేదిక, గత ఏడాదిలో ఉపాధి కల్పించినట్లు రుజువుగా విజయ గాథలు (సక్సెస్ స్టోరీస్), ఫోటోలు, బ్యాంక్ స్టేట్మెంట్లు, జిల్లాలో శిక్షణ ఇస్తున్న సంస్థల వివరాలు మరియు విద్యార్హతలతో కూడిన అధ్యాపకుల జాబితాను కూడా తప్పనిసరిగా అందజేయాలి. అర్హత కలిగిన శిక్షణా సంస్థలు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా, తమ ప్రతిపాదనలను అవసరమైన అన్ని పత్రాలతో సహా త్వరగా సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం సుధీర్ కోరారు.


# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారిణులకు ఘన సన్మానం




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 11, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జేఎన్‌టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ మరియు రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు గెలుచుకున్న క్రీడాకారులను సత్కరించారు. కరీంనగర్‌లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థిని కుమారి రంగూ విరించి స్వప్నిక, 2026 జూన్ 03 నుండి 08 వరకు చెన్నైలోని హిందుస్థాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూహెచ్ తరపున ప్రాతినిధ్యం వహించారు. ఆమె జేఎన్‌టీయూహెచ్ చరిత్రలో 84 కేజీల మహిళల పవర్‌లిఫ్టింగ్ విభాగంలో మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. జేఎన్‌టీయూహెచ్‌లోని యూసీఈఎస్‌టీహెచ్ సీఎస్ఈ మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి బత్తుల సంజన, 2026 మే 23 నుండి 25 వరకు భోపాల్‌లోని మానసరోవర్ గ్లోబల్ యూనివర్సిటీలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు. పతక విజేతలను అభినందిస్తూ, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జేఎన్‌టీయూహెచ్‌కు గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం తన క్రీడాకారులకు సాధ్యమైనంత మద్దతు, ప్రోత్సాహాన్ని అందిస్తూనే ఉంటుందని, వారు మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి సహాయపడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్. ఎస్. దిలీప్ హాజరయ్యారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నల్లగొండ అశోక్, ఎస్వీఈఎస్ సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. శ్రీనివాస్, పవర్‌లిఫ్టింగ్ కోచ్ శ్రీ కౌశిక్ మరియు టీమ్ మేనేజర్ ఎస్. దామోదర్ అథ్లెట్లను వారి అద్భుత విజయాలకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## - వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరిఫా బేగం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 11, (విజన్ ఆంధ్ర) : ఎన్.పి.ఆర్ డి. ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. కలెక్టర్,ఆర్.డి. ఓ .కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది..... ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. వికలాంగులకు ఇచ్చిన హామీలను. వృద్ధులకు వితంతువులకు ఇచ్చిన. మాట మర్చి. రెండు సంవత్సరాలు వెళ్లి మూడో సంవత్సరంలో ఉన్నప్పటికీ అమలు చేయడంలో వైఫల్యం చెందాయి. ఇప్పటికైనా వెంటనే స్పందించి వికలాంగులకు 40 16 రూపాయల నుండి 6016 రూపాయల ఇవ్వాలని. వృద్ధులతో వితంతులకు. 2016 రూపాల నుండి4016. ఇవ్వాలని. మహిళా సమైక్యలకు ఇస్తున్న ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి ముఖ గుర్తింపు ఇంటి వద్దని చేయాలి. జూన్ నెల 2వ తేదీ 26వ సంవత్సరం నాడు. తానన్న కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలని. రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల 85000 మంది దరఖాస్తుల పెట్టినారు. ఇందులో నుండి రెండు లక్షల మందికి ఇస్తామన్నారు వాటిని వెంటనే ఇవ్వాలి మిగతావారు కూడా ఇవ్వాలి. ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ప్రజా ప్రతినిధులుగా నామినేటెడ్ పోస్టుల ఐదు శాతం వికలాంగులకు ఇవ్వాలి. ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలి. ఎన్.పి.ఆర్.డి. ప్రధాన కార్యదర్శి ఆరిఫా బేగం శివకుమార్ గణేష్ ప్రవీణ్ లక్ష్మీ తదితరులుపాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ లో తప్పిన ముప్పు

విశాఖపట్టణం (విజన్ ఆంధ్ర) : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో వరుసగా జరుగుతున్న ఘటనలు కార్మికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. మూడు రోజుల క్రితం జరిగిన భారీ ప్రమాదంలో 9 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషాదం ఇంకా మరువక ముందే.. ఈ తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ప్లాంట్‌లో మరో ప్రమాదం చోటుచేసుకుంది. భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. ఎస్ఎమ్ఎస్-1 విభాగంలోని ఆర్గాన్ రిన్సింగ్ స్టేషన్ వద్ద లాడిల్ నుండి ద్రవ ఉక్కు ఒక్కసారిగా లీకైంది. అయితే, లీకేజీ జరిగిన సమయంలో అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో మరో పెద్ద ప్రాణ నష్టం, ముప్పు తప్పినట్లయింది. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే అలాంటి ఘటన పునరావృతం కావడంతో స్టీల్ ప్లాంట్ కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జూన్ 8న ఎస్ఎమ్ఎస్-2 విభాగంలో లాడిల్ నుండి ద్రవ ఉక్కు పొంగిపొర్లడం వల్ల 9 మంది అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ మరణాల నేపథ్యంలో ఇప్పటికే కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భారీ ఎక్స్‌గ్రేషియా అందించింది

## మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాల పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జూన్ 11:(విజన్ ఆంధ్ర) : మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వి సి హాల్ నందు ఉపాధి హామీ పథకం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేయుత పెన్షన్లలో ఫేస్ అథెంటికేషన్ త్వరగా పూర్తిచేయాలని పెన్షన్లలో అర్హులు, అనర్హుల జాబితా రిజిస్టర్లు తప్పక నిర్వహించాలని, ఎంపీడీవో లాగిన్ లో ఉన్న పెండింగ్ వాటికి అప్రూవల్ ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించి అన్నింటికి మరుగుదొడ్లు పూర్తి చేయాలని అలాగే కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు కూడా మరుగుదొడ్లు మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీల దగ్గర ఉన్న వాటికి సామూహిక మరుగుదొడ్లు పూర్తి చేయాలని రానున్న వర్షాల దృష్ట డ్రైనేజ్, ఇంకుడు గుంతలు పూర్తి చేయాలని రాబోవు వన మహోత్సవం సందర్భంగా చెట్లు నాటడానికి స్థలాలను గుర్తించి గుంతలు తీయించాలని, పండ్ల తోటలు మునగ తోటలు పెంచు లబ్ధిదారులను గుర్తించి వారికి ఉపాధి హామీ కింద లబ్ధి చేకూరేలా చేయాలని ఉపాధి హామీ మెటీరియల్ ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను పూర్తి అయిన పనులకు చెల్లింపులు చేసి నిధులు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పి డి సన్యాసయ్య, జడ్పి సి ఇ ఓ శిరీష, డీపీఓ యాదగిరి, అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పిల్లలకు 100శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

### - టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్, డీఈఓ లకు వినతి




కామారెడ్డి బ్యూరో జున్ 11(విజన్ఆంధ్ర)జిల్లాలోని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 100% ఫీజు రాయితీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ... జిల్లాలో 500 పైగా అర్హులైన జర్నలిస్టులు ఉన్నారు. వీరిలో పేద, మధ్యతరగతి కి చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. అందుకని వారి పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 100% ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ జీవో ప్రకారం 100శాతం రాయితీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయ సూపరింటెంట్ వరప్రసాద్, జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ , ఆబిద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాస్, జర్నలిస్టులు శివ, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ముదాం శంకర్ పటేల్, ముదాం వెంకటేశ్వర్లు, మాణిక్య శ్రీకాంత్, మధు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూడబ్ల్యూఐ–ఇన్‌వీడియో భాగస్వామ్యంతో ఏఐ ల్యాబ్




హైదరాబాద్, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ ఫిల్మ్, కమ్యూనికేషన్ అండ్ క్రియేటివ్ ఆర్ట్స్ విద్యాసంస్థ విజిలింగ్ వుడ్స్ ఇంటర్నేషనల్(డబ్ల్యూడబ్ల్యూఐ), ఏఐ వీడియో ప్లాట్‌ఫామ్ ఇన్ వీడియో భాగస్వామ్యంతో ముంబై ఫిల్మ్‌సిటీ క్యాంపస్‌లో అత్యాధునిక 'డబ్ల్యూడబ్ల్యూఐ–ఇన్‌వీడియో ఏఐ ల్యాబ్'ను ఏర్పాటు చేయనున్నట్లు డబ్ల్యూడబ్ల్యూఐ స్థాపకుడు, చైర్మన్ సుభాష్ ఘయ్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్‌వీడియో వ్యవస్థాపకుడు, సీఈఓ సంకేత్ షా తోకలసి ఆయన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఇన్‌వీడియో ఆధునిక ఏఐ టూల్స్‌తో పాటు 'ఏజెంట్ వన్' ఏఐ ఫిల్మ్‌మేకింగ్ ఏజెంట్ వినియోగంపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కథన నిర్మాణం, కంటెంట్ సృష్టిలో ఏఐ వినియోగంపై ప్రాయోగిక అనుభవం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్ ఫిల్మ్‌మేకర్లను ఏఐ ఆధారిత సృజనాత్మక ప్రపంచానికి సిద్ధం చేయడంలో ఈ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏఐ టెక్నాలజీతో పాటు మానవ సృజనాత్మకతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలనే ఉమ్మడి లక్ష్యంతో ఈ భాగస్వామ్యం కుదిరిందని పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా సిరిపురం రాజేష్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11,(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగామంచిర్యాల కు చెందిన సీనియర్ న్యాయవాది సిరిపురం రాజేష్ ను నియమించారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ,రాజకీయ కమిటీ చైర్మన్ ఆగిరి వెంకటేష్, మహాసభ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, నాయకులు రావికంటి వెంకటేశం, చిలువేరు నాగేశ్వరరావు పాల్గొన్నారు

# మల్కాజిగిరిలో మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు

### *గంటల్లోనే ప్రధాన నిందితుడి అరెస్ట్*

### *పిస్టల్, తూటాలు, కత్తులు స్వాధీనం,*



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 11 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన దేశీయ తయారీ పిస్టల్, సజీవ తూటాలు, కత్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం. 479/2026 కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. మృతురాలు ధమరా నిశారాణి (35) కాగా, ప్రధాన నిందితుడు ఆమె భర్త ధమరా అరుణ్ కుమార్ (48). అతడు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మరో నిందితుడు హర్విందర్ సింగ్ అలియాస్ హర్భజన్ సింగ్ పరారీలో ఉండగా, మిర్ ముజమ్మిల్ అలీ ఖాన్ (23) పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. దాంపత్య విభేదాలే హత్యకు కారణం:పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, అరుణ్ కుమార్ మొదట నిశారాణి అక్కను వివాహం చేసుకున్నాడు. అనంతరం నిశారాణిని వివాహం చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్య నిశారాణి ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అరుణ్ కుమార్ తరచూ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ వేధింపుల కారణంగా నిశారాణి పలుమార్లు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని తన బంధువుల వద్ద ఆశ్రయం పొందినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల దాంపత్య కలహాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, జూన్ 10న సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో మారుతి నగర్‌లోని తన నివాసంలోనే నిశారాణిపై తుపాకీతో కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. గతంలోనూ తుపాకీ కేసులో నిందితుడు:అరుణ్ కుమార్ గతంలో అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 134/2026లో అక్రమ తుపాకీ కలిగి ఉన్న కేసులో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో తేలింది. ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీ అనంతరం విడుదలై తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ కలహాలు మరింత పెరిగినట్లు పోలీసులు గుర్తించారు. గంటల్లోనే ఛేదించిన పోలీసులు:హత్య జరిగిన వెంటనే మల్కాజిగిరి పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో జూన్ 11న ఉదయం మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన నిందితుడు అరుణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు,ఒక దేశీయ తయారీ పిస్టల్,మూడు సజీవ తూటాలు ఉన్న మ్యాగజైన్,ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ బటన్ నైఫ్,రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులు,ఒక సర్జికల్ బ్లేడ్,ఒక మారుతి బలెనో కారు,ఒక బజాజ్ చేతక్ స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆధ్వర్యంలో, జాయింట్ కమిషనర్ సి. శ్రీధర్, ఐపీఎస్, అదనపు డీసీపీ రామ్ కుమార్, ఏసీపీ వి. యాదగిరి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీను, ఏఎస్ఐ బి. సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్, పీసీలు ఎస్. యెల్లా స్వామి, ఎం. షానూర్ బాబు తదితరుల ప్రత్యేక బృందం సమన్వయంతో కేసును ఛేదించింది. కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కుటుంబ హింస, బెదిరింపులు, అక్రమ ఆయుధాల వినియోగం వంటి ఘటనలను వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112కు తెలియజేయాలని మల్కాజిగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అక్రమ తుపాకులు, ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, వినియోగించడం వంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ ఆయుధాల సమాచారం, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికల గురించి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బిఎల్ఎ పార్టీ కి వెన్నుముక

- ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమిస్తుంది
- సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే చర్యలు అంగీకరించబోం



సూర్యాపేట జూన్ 11:(విజన్ ఆంధ్ర) : సర్ పేరుతో ఓటర్ల హక్కులను హరించవద్దని ఎం ఎల్ సి బల్మూరి వెంకట్,సీనియర్ నాయకులు కత్తి వెంకటస్వామి అన్నారు. గురువారం పట్టణంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో బూత్ లెవల్ ఏజెంట్ల కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్ వలన పేదలు, కార్మికులు, గ్రామీణ ప్రాంత ప్రజలు అవసరమైన పత్రాలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అయితే వారి ఓటు హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ కు ఉందన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, అంతటి గొప్ప ఆయుధాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ హరించరాన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే చర్యలు అంగీకరించబోమని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ సర్ ప్రక్రియను పర్యవేక్షిస్తుందని. ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తుందన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు,ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి జానయ్య, నాయకులు తండు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి బిఆర్టియు వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11,(విజన్ ఆంధ్ర) ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందిం చాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ( బి ఆర్ టి యు) జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా గురువారం వినతి పత్రం అందజేశారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్, యువతకు ఉద్యోగాలు, ఓటర్లకు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి ఆటో కార్మికుల సమస్యల గురించి వివరించి వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆటో కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం

- కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో), జూన్ 11 : కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ యం రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో జున్ 11(విజన్ ఆంధ్ర)ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర, చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపుప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎస్పీఎం. రాజేష్ చంద్ర, చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి ఆటంకమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, మంచి భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు. వారిని పనుల్లో నిమగ్నం చేయడం వల్ల వారి శారీరక, మానసిక విద్యా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతుంది. అందువల్ల 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించరాదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, బాల కార్మికులను గుర్తించి వారికి విద్యా అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా బాల కార్మికులను పనుల్లో పెట్టుకోకుండా, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "బాల్యం చదువుకోడానికి ' పని చేయడానికి కాదు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని బాలల హక్కుల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ, సీఎస్ఎం మమత, సంధ్యారాణి, విశ్వజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లికుదురు మండలంలో ముగిసిన గ్రామసభలు

### - సమన్వయంతో గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి




నెల్లికుదురు. జూన్ 10, విజన్ ఆంధ్ర:మండలం లో నిర్వహిస్తున్న గ్రామసభలు బుధవారంతో ముగిశాయి. హనుమాన్ నగర్ తండా సర్పంచ్ గుగులోతు అశోక్, రాజుల కొత్తపల్లి జనార్దన్ రెడ్డి, సీతారాంపురం భాస్కర్, ఆలేరు నాయని పద్మ, పార్వతమ్మ గూడెం పూలమ్మ, బ్రాహ్మణ కొత్తపెల్లి చిర్ర ఏకాంతం గౌడ్, దుర్గ భవాని తండా వీరన్న నాయక్ లతో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యారు. సభలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..డస్ట్ బిన్ కు సంబంధించిన పచ్చ, నీలం,ఎరుపు,నలుపు డబ్బాలలో ఏ ఏ చెత్త ఉంచాలో అవగాహన కల్పించారు. వైద్య,విద్య,పంచాయతీ గ్రామీణాభివృద్ధి,రెవిన్యూ, స్త్రీ శిశు సంక్షేమ,వికలాంగులు, వయోవృద్ధులు,గిరిజన, సాంఘిక సంక్షేమం,మైనారిటీ, స్వయం సహాయక సంఘాలు,మిషన్ భగీరథ,వ్యవసాయ, ఇరిగేషన్,ఫారెస్ట్ తదితర శాఖలలో గ్రామస్తులకు చెందిన అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ గంజాయి తాగిన,విక్రయించిన కేసులు తప్పవు అని హెల్మెట్ ధరించి బైకు లు నడపాలని సూచించారు. ఆయా గ్రామాలలో ఉపసర్పంచ్ లు, ఐసిడిఎస్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




సంగారెడ్డి బ్యూరో ,జూన్:11(విజన్ఆంధ్ర) తెలంగాణ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో సంగారెడ్డి రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి . ఎంపీసీ విభాగంలో బుశ్రాబాను 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ దక్కించుకుందని కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధిఅన్నారు. గురువారం నాడు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రసన్నారెడ్డి 467, సాయి శృతిక 466 మార్కులు సాధించారని,బైపీసీలో నవ్య ఖాన్ 436, అదీనా తంకీన్ 435, ద్రితినా రెడ్డి 435, అయేషా ఫాతిమా 434 మార్కులు సాధించి ప్రతిభ చాటారని తెలిపారు.సీఈసీ విభాగంలో గాయత్రి 485, జ్యోతిక 484, రిక్తా మండల్ 484 మార్కులు సాధించారని ఉపన్యాసకులు కృషి విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించామని తెలిపారు.విజయాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ కృపానిధి అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన చత్రపతి శివాజీ సమ్మర్ క్యాంప్

### - విద్యార్థులకు ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ



నారాయణపేట, జూన్ 11 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలో నిర్వహించిన చత్రపతి శివాజీ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు కుంగ్‌ఫూ, యోగా, బాక్సింగ్ వంటి ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇచ్చి, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సలహా న్యాయవాది రఘువీర్ యాదవ్, బాలరాజ్ (సి టీం), గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ విద్యలను పట్టుదలతో నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. ఏదైనా దాడి జరిగినప్పుడు ప్రతిఘటించే శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ చదువులో కూడా చురుకుగా రాణించాలని ప్రోత్సహించారు. ప్రదర్శనలు, బహుమతుల ప్రదానం: ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న కటాస్ యోగా, స్టిక్ ఫైట్, బాక్సింగ్, మరియు రెజ్లింగ్ ప్రదర్శనలను అద్భుతంగా ప్రదర్శించి అందరినీ అలరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది విద్యార్థులకు 'యెల్లో బెల్ట్'లు, 8 మంది విద్యార్థులకు 'ఆరెంజ్ బెల్ట్'లను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు నానక్ రామ్, కోన సాయి కృష్ణ, రఘు, శివ, విజయ్, రాజేశ్వరి, స్వాతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేచరాజుపల్లిలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



నెల్లికుదురు. జూన్ 11 విజన్ ఆంధ్ర:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామం లోని ప్రాథమికోనత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ (మిలీనియం) అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల కృష్ణారెడ్డి , ప్రాథమికోన్నత పాఠశాల పునాది వేసినటువంటి సట్ల మల్లయ్య అలాగే పూర్వ ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు కోటగిరి కిరణ్ కుమార్ మిగతా విద్యార్థులు అంతా కలిసి ఆనందోత్సాహాలతో 26 సంవత్సరాల క్రితం కాలాన్ని నెమరు వేసుకొని మిగతా విద్యార్థులకు సెల్ ఫోన్ లే కాకుండా ఆటపాటలతో మానసిక ఉల్లాసాన్ని పొందాలని క్రమశిక్షణను పాటించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని మోదీ పాలనలో దేశ అభివృద్ధి

## - రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11,(విజన్ ఆంధ్ర)భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలోనే దేశ అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మంచిర్యాల పట్టణంలోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తో కలిసి మాట్లాడారు. దేశ ప్రజలకు మోదీ పాలన పై విశ్వాసం ఉంది కాబట్టే మూడో సారి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశ ప్రజలకు మోదీ పాలనపై పెట్టుకున్న విశ్వాసం అనుగుణంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధి మరియు పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం దేశ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే అభివృద్ధి, నూతన విమానాశ్రయాల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపట్టారని తెలిపారు. మంచిర్యాల జిల్లా లో గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారుల నిర్మాణం, మంచిర్యాల అమృత్ భారత్ రైల్వే స్టేషన్, వందేభారత్ రైలు మంచిర్యాల లో నిలుపుదల లాంటి అభివృద్దే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు గాజుల ముకేష్ గౌడ్, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, నాయకులు సంజీవరావు, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వరావు, తుల ఆంజనేయులు, పెద్దపల్లి పురుషోత్తం, పట్టి వెంకటకృష్ణ, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రే చక్రవర్తి, మోటపలుకుల తిరుపతి, బెల్లంకొండ మురళి, దేగ బాపు, మోతె సుజాత, నాంపల్లి శ్రీనివాస్, కమలకరావు, కర్రే లచ్చన్న, సదానందం మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి

### - పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11,(విజన్ ఆంధ్ర)జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అభివృద్ధి పనులను పర్యవేక్షణలో కలెక్టర్అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేచరాజుపల్లిలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



నెల్లికుదురు. జూన్ 11 విజన్ ఆంధ్ర:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామం లోని ప్రాథమికోనత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ (మిలీనియం) అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల కృష్ణారెడ్డి , ప్రాథమికోన్నత పాఠశాల పునాది వేసినటువంటి సట్ల మల్లయ్య అలాగే పూర్వ ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు కోటగిరి కిరణ్ కుమార్ మిగతా విద్యార్థులు అంతా కలిసి ఆనందోత్సాహాలతో 26 సంవత్సరాల క్రితం కాలాన్ని నెమరు వేసుకొని మిగతా విద్యార్థులకు సెల్ ఫోన్ లే కాకుండా ఆటపాటలతో మానసిక ఉల్లాసాన్ని పొందాలని క్రమశిక్షణను పాటించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ పై బీజేపీ కుట్ర!

### *వనపర్తి యువజన కాంగ్రెస్ జిల్లా ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్*

గోపాల్ పేట జూన్ 11 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసారు. ఈ నామినేషన్ ని రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంలో బీజేపీ కుట్ర ఉందని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ అన్నారు. తెలంగాణలో మీనాక్షి నటరాజన్ పై కేసు ఉందనే సాకుతో రిజెక్ట్ చేశామంటున్న ఎన్నికల కమిషన్ బీజేపీ మోచేతి నీళ్లు తాగకుండా పూర్తి వివరాలు తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణలో మీనాక్షి నటరాజన్ పై ఎలాంటి కేసు లేదని పిర్యాదు మాత్రమే ఉందన్నారు. క్రిమినల్ కేసు ఉందన్న బీజేపీ నాయకుడి కంప్లైంట్ తోనే నామినేషన్ ని ఎలా రిజెక్ట్ చేస్తారని దమ్ముంటే కేసు వివరాలు బయటపెట్టాలన్నారు. నటరాజన్ పై పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు, ఆ పిర్యాదు తాలూకు అక్నాలెడ్జ్మెంట్ మాత్రమే ఉందని దీంతో నామినేషన్ ని ఎలా రద్దు చేస్తారని అన్నారు. మోడీకి కాలం దగ్గర పడిందని రాహుల్ గాంధీకి బయపడి కాంగ్రెస్ ను ఎలాగైనా అంతం పొందించాలనే ఒక నీచపు ఆలోచనతోనే ఈ రోజు బీజేపీ ఎన్నికల కమిషన్ తో కలిసి ఈ కుట్రలు చేస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని అన్నారు.మీనాక్షి నటరాజన్ గారు సుప్రీంకోర్టును ఆశ్రాయించించారని కచ్చితంగా కోర్టులో ఎన్నికల కమిషన్ బీజేపీ అసలు రంగు బయటపడుతుందని అన్నారు. తెలంగాణ నుంచే బీజేపీ పతనం మొదలు అవుతుందని, రాబోయే కాలం రాహుల్ గాంధీదే అన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రోటోకాల్ వివాదం

### - కమిషనర్‌కు బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ఫిర్యాదు



కల్వకుర్తి జూన్ 11 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి మున్సిపాలిటీలో అధికారిక కార్యక్రమాల నిర్వహణలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఉమ్మడిగా ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ల అధికారాలకు భంగం కలిగించే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, మున్సిపల్ కౌన్సిల్‌తో ఎలాంటి అధికారిక సంబంధం లేని వ్యక్తులు ప్రభుత్వ కార్యక్రమాలు, వార్డు సభల్లో అధిక ప్రాధాన్యతతో వ్యవహరిస్తూ ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. అధికారులను ప్రభావితం చేస్తూ, ప్రజలకు ఇష్టానుసారంగా హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యల వల్ల మున్సిపల్ కౌన్సిల్ గౌరవానికి భంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రోటోకాల్ ప్రకారం, ఒక వ్యక్తి అన్ని వేదికలపై తానే మాట్లాడడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం మున్సిపల్ వ్యవస్థను అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ అంశంపై గతంలోనే ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని, అందుకే రెండోసారి కమిషనర్‌ను కలిసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న వార్డు సభల్లో పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నివారణ, ఎస్ఐఆర్ కార్యక్రమాలపై చర్చించాల్సిన సమయంలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కూడా ఆరోపించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ల వంటి అంశాలను సభల్లో ప్రస్తావించడం ద్వారా అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని పేర్కొన్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీకి ఉన్న గౌరవప్రదమైన సంప్రదాయాలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నాయకులు అన్నారు. ఇకపై ప్రోటోకాల్ ఉల్లంఘనలు పునరావృతమైతే సహించబోమని హెచ్చరిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి కొనసాగితే వార్డు సభలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.

## ముచ్చోనిపల్లి రిజర్వాయర్ వద్ద యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

### - అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



గట్టు జూన్ 11 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని ముచ్చోనిపల్లి రిజర్వాయర్, 109 ప్యాకేజీ అలుగు వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రింబవళ్లు అనధికారికంగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతూ కొందరు వ్యక్తులు యథేచ్ఛగా సాగిస్తున్న ఈ అక్రమ దందాపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.స్పందించని స్థానిక యంత్రాంగం:ఈ అక్రమ మట్టి రవాణాపై గద్వాల ఆర్డీఓ, గట్టు తహసిల్దార్, గట్టు ఎస్ఐ. లకు స్థానికులు పూర్తి సమాచారాన్ని అందించారు. అక్రమ తవ్వకాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను వాట్సాప్ ద్వారా అధికారులందరికీ పంపినప్పటికీ, వారు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు అందినా క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో, ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ మట్టి తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని, నిబంధనలను ఉల్లంఘించి తవ్వకాలు జరుపుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముచ్చోనిపల్లి గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీగా విట్టల్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 11, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీగా విట్టల్ పదోన్నతి పొందారు ఈ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి, తదుపరి వారి సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా విట్టల్ ని శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో డిఎంఓ గజానంద్, మార్కెట్ కమిటీ యూనియన్ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఆజామలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### - సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

దుబ్బాక రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లాలో బాలికపై జరిగిన అమానుష ఘటనను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో వేగంగా విచారించి నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు గౌస్ పాషాపై పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనలో బాలిక తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుండటం ఆందోళన కలిగించే విషయమని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చిన్నారుల భద్రత విషయంలో సమాజం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఇలాంటి అమానుష ఘటనలను మతాలు, కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని, మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు కఠిన చట్టాల అమలుతో పాటు వేగవంతమైన న్యాయ ప్రక్రియ అవసరమని ఆమె పేర్కొన్నారు.నిందితుడికి వెంటనే శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు విచారణ చేపట్టాలని, బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### –జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11,(విజన్ ఆంధ్ర) : ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి కాఫీలు అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ జూన్ 11 విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం లింగాన్ వాయి గ్రామానికి చెందిన తిరుపాల్ ఆపరేషన్ కొరకు 5,00,000- రూపాయల ఎల్ఓసి కాఫీని,అయిజ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కే పద్మ ఆపరేషన్ కొరకు3,40,000- రూపాయల ఎల్ఓసి కాపీలను వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అవయవ ట్రాన్స్ ప్లాంట్ డే వేడుక

బంజర హిల్స్ : ప్రపంచ అవయవ ట్రాన్స్ ప్లాంట్ డే వేడుకలను బంజర హిల్స్ లోని సౌత్ ఏషియా లివర్ ఇన్స్టిట్యూట్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాడు అవయవ ట్రాన్స్ ప్లాంట్ విధానానికి ఆధ్యుడిగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన మాజీ ఐఏఎస్ పివిఎన్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లివర్ దాతలతో పాటు గ్రహీతలను డాక్టర్ టామ్ చెరియన్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో రెండు లక్షల మందికి పైగా అవయవాలు ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకొని సంతోషంగా బతుకుతున్నారని అన్నారు. ఒకప్పటితో పోలిస్తే నేడు అవయవ ట్రాన్స్ ప్లాంట్ చికిత్స విధానాలలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. ఇండియాలో ఫ్యాటీ లివర్ సమస్య తీవ్రంగా పెరుగుతున్నదని ఇది ఆందోళనకరంగా ఉన్నదని దీనిని లివర్ సిరోసిస్ గా మారకముందే జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను చిన్న వయసులోనే లివర్ ట్రాన్స్ ప్లాంట్ చేయించుకున్న వారికి కాలేయం అందించిన కుటుంబ సభ్యులను ఆయన సన్మానించారు.

# చెన్నవరం ఉరుసు మహోత్సవం జయప్రదం

బద్వేల్ విజన్ ఆంధ్ర : బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని చెన్నవరం గ్రామం కాశినాయన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావల్లి ఆహ్వానం మేరకు వెళ్లి దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సుభాన్ బి , పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, దేశి రెడ్డి రమణారెడ్డి ,జల్లి రవిచంద్ర , చౌడేశ్వరావు , ఇటుకులపాడు మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, రఫీ, అస్లాం,

నాయబ్ రసూల్ , చిన్న శ్రీరాములు, ముజాహిద్ , రమణయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు

# గురుకుల కోసం ఎదురు చూస్తూ, సీటు రాలేదని నిరాశ చెందారా..?

**- అయితే ఇప్పుడు ఆ చింత అవసరం లేదు..**

**- సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారి టి రమేష్**

గట్టు జూన్ 11 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహం నందు అన్ని సదుపాయాలు ఉన్నాయని సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారి టి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమన మండల కేంద్రంలోని పాఠశాలలో మంచి విద్యను అందించే సామర్థ్యం కలిగిన, మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులు మన జెడ్ పి హెచ్ ఎస్. గట్టు నందు కలరు. కావున కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా అందరికీ సీటు కల్పించాలని హాస్టల్ లో చదువుకొని మంచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులకు చదువుకోవాలని ఆశతో ఎవరైనా రాని ఎంత మందైనా రాని వచ్చిన ప్రతి ఒక్కరికీ సీటు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి. సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారి టి రమేష్ ,గట్టు,సెల్ ఫోన్: 7729055409

# మంత్రి సమక్షంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక రిపోర్టర్ విజన్ ఆంధ్ర : ఉప కాలువల పూర్తి, గోదాముల నిర్మాణం, రోడ్లకు నిధులు మంజూరు చేయాలి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గ రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యలు, రోడ్ల నిర్మాణం, గోదాముల కొరత తదితర అంశాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి సమక్షంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను నిలదీశారు. అక్బర్‌పేట–భూంపల్లి మండలం నగరం గ్రామంలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి దుబ్బాక నియోజకవర్గానికి చెందిన 594 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదుబ్బాక నియోజకవర్గ రైతులు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల ప్రధాన కాలువల ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ, ఉప కాలువల పనులు ఇంకా పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని మంత్రులను కోరారు. ఎల్లారెడ్డిపేట ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేస్తే 17 గ్రామాలకు సాగునీరు అందుతుందని వివరించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి విస్తీర్ణం పెరగడంతో వరి దిగుబడిలో దుబ్బాక రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలిచిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నప్పటికీ నిల్వ చేసుకునేందుకు సరిపడా గోదాములు లేవని, వెంటనే గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గంలోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త రోడ్డు కూడా మంజూరు కాలేదని విమర్శించారు. హామ్ పథకం కింద కూడా ఎలాంటి రోడ్ల నిర్మాణాలకు అనుమతులు రాలేదన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం 27 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్‌కు అప్పగించామని, వెంటనే పాఠశాల మంజూరు చేయాలని కోరారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో దుబ్బాక పట్టణంలో వెజ్–నాన్ వెజ్ మార్కెట్, టౌన్ హాల్ నిర్మాణాల కోసం రూ.9 కోట్లు మంజూరు చేయించగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. ఆ నిధులను తిరిగి మంజూరు చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎమ్మెల్యే కోటా కింద పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని, ఇటీవల గాలివానల కారణంగా కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇంధన పొదుపు కోసం కాన్వాయ్‌లను తగ్గించాలని పిలుపునిచ్చినప్పటికీ, మంత్రి వివేక్ వెంకటస్వామి వందలాది పోలీసు వాహనాలతో భారీ కాన్వాయ్‌లో కార్యక్రమానికి రావడం విచారకరమని ఎమ్మెల్యే చురకలంటించారు. ప్రధాని సూచనలను సైతం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, అభివృద్ధి పనుల పూర్తి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అన్నదాతలకు మొక్కజొన్న 'బాండ్' ఉరితాడు

**- నకిలీ విత్తనాలతో నట్టేట మునిగిన రైతులు!**

**-ఎచర్ల మండలం కొత్తపల్లిలో 200 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం**

**- స్పందించని కంపెనీ, రోజులు గడుపుతున్న వైనం**

**- మేము నష్టపోయాము అంటున్న ఆర్గనజర్లు**

**- చెయ్యవలసింది చేశాం , మాకు సంబంధం లేదు చేతులు దులుపుకుంటున్న అధికారులు,**

**- సెటిల్మెంట్లే తప్ప చర్యలు లేవు ఆవేదనలో రైతాంగం**

చర్ల,జూన్ 11 (విజన్ ఆంధ్ర): అప్పు చేసి ఆశగా విత్తనాలు చల్లితే చేతికి రావాల్సిన పంట రాక, అప్పుల ఊబిలో కూరుకుపోయి రోడ్డున పడ్డాం అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు, 'బాండ్' వ్యవసాయం పేరుతో యు.పి.ఎల్ అడ్వెంట కంపెనీ విత్తనాలను నమ్మి 21 మంది రైతులు సుమారు 200 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసి భారీగా నష్టపోయారు.ఎఅసలేం జరిగిందికొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు యు.పి.ఎల్ అడ్వెంట ,204, 209 విత్తనాలను ఎంచుకున్నారు, ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశపడితే, కనీసం 3 క్వింటాళ్లు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. 110 రోజుల పంట కాలం ముగిసినా, చేతికి వచ్చిన పంట అప్పులు తీరక ఎక్కువ కావడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు, విత్తనాలు ఇచ్చేటప్పుడు కనీసం బిల్లులు ఇవ్వని ఆర్గనైజర్లు, కేవలం సంతకాలు మాత్రమే చేయించుకుని, ఇప్పుడు బాధ్యతను విస్మరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ఎబాండ్ల మీద బాండ్లు పరిహారం మాత్రం సున్నా బ్యాండుమండల వ్యవసాయ అధికారి లావణ్య సమక్షంలో, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 70,000 నుంచి రూ. 80,000 వరకు పరిహారం ఇస్తామని ఆర్గనైజర్లు ఒప్పందం చేసుకున్నారు, అయితే మాట ఇచ్చిన సమయానికి పరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, 8 ఎకరాల్లో పంట వేసిన రైతుకు కేవలం 4 ఎకరాలకే నష్టపరిహారం ఇస్తామనడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది.ఎసాకులు చెబుతున్న ఆర్గనైజర్లు , పట్టించుకోని వ్యవసాయ శాఖ! ఈ వ్యవహారంపై ఆర్గనైజర్లను వివరణ కోరగా మాకూ 25 లక్షల వరకు నష్టం వాటిల్లింది, మాకు లాభం రాలేదు పైగా నష్టపరిహారం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందంటు చెప్పుకొస్తున్నారు, మరోవైపు మండల వ్యవసాయ అధికారి లావణ్య స్పందిస్తూ, ఇది ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన విషయం, మాకు సంబంధం లేదు అని చేతులు దులుపుకోవడం గమనార్హం, రైతులే జాగ్రత్తగా ఉండాలని హితవు పలుకుతూ, ఏదో మొక్కుబడిగా ఆర్గనైజర్లకు సెటిల్మెంట్ చేసుకోమని చెప్పామని తప్ప, క్షేత్రస్థాయిలో బాధ్యత వహించకపోవడంపై రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు.ఎప్రశ్నిస్తున్న రైతులుబిల్లులు లేకుండా విత్తనాలు అమ్మి, బాధ్యత తీసుకోని ఆర్గనైజర్లపై చర్యలేవి ఎఏళ్ల తరబడి రైతులకు



అండగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు, మాకు సంబంధం లేదు అని ఎలా చెబుతారు ఎఅప్పుల ఊబిలో ఉన్న రైతులకు సకాలంలో పరిహారం అందజేసే దిశగా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదుఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు స్పందించి, కొత్తపల్లి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధ్యులైన కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు రైతులు కోరుతున్నారు.

# 'డైమండ్ షేక్' మృతికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఘన నివాళి



మల్కాజిగిరి,జూన్ 11,(విజన్ ఆంధ్ర) : గౌతంనగర్ డివిజన్ జయగిరి లక్ష్మీనర సింహస్వామినగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త డైమండ్ షేక్ మృతికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. గురువారం ఆయన,మృతుడి నివాసానికి వెళ్లి, షేక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ డైమండ్ షేక్ పార్టీ కోసం చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారికి ఎల్లప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, అనిల్, సిద్ధి రాములు,నగేష్ గౌడ్, వెంకటేష్, కృష్ణ గౌడ్, నరహరి, మల్లేష్, మర్రి శ్రీను, శంకర్,లక్ష్మణ్ యాదవ్,భాను, హాబీబ్, నూర్యప్రకాశ్,నందు,సతీశ్,గణేష్ ,లక్ష్మణ్ చారి పాల్గొన్నారు.


# ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

**- కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి**

న్యూఢిల్లీ,జూన్11 : ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మిక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మూడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై తాజాగా దాడి జరిగింది. ఒమన్ తీరంలో ఆ నౌకపై అమెరికా మిలిటరీ దాడి చేసింది. వారంరోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. ఈ రోజు ఉదయం ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం అని పేర్కొంది. ఈ నౌక పేరు జలవిహార్‌గా తెలుస్తోంది.

## దుబ్బాక కోర్టు తరలింపుపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి స్థల పరిశీలన చేసిన మన ప్రియతమ అభిమాన నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక రిపోర్టర్ విజన్ ఆంధ్ర :దుబ్బాక పట్టణంలో కోర్టు ఏర్పాటు అంశంపై ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఈరోజు పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించారు. నిన్నటి రోజు లిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా మిత్రులతో ప్రకటించిన విధంగానే మంత్రిని దుబ్బాకకు తీసుకువచ్చి, ప్రస్తుతం ఉన్న కోర్టుకు శాశ్వత భవనం ఏర్పాటుకు పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అనుకూలంగా ఉంటుందని వివరించారు. ఈ మేరకు మంత్రి ఆ స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిశ్రీనివాస్ రెడ్డిలి మంత్రి తో మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి దూరదృష్టితో దుబ్బాకకు కోర్టును తీసుకువచ్చారని,అయితే గత ప్రభుత్వం కోర్టు అభివృద్ధి మరియు శాశ్వత భవన నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. దుబ్బాక కోర్టును ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోయే ప్రసక్తే లేదని, పట్టణ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి



స్థలంలోనే కోర్టు భవనాన్ని ఏర్పాటు చేయాలని మంత్రికి సూచించినట్లు తెలిపారు. దీనిపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మరియు మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం శంకుస్థాపనకు తరలిన నాయకులు

మల్కాజిగిరి,జూన్ 11,(విజన్ ఆంధ్ర) : ఈ నెల7వ తేదీన ఆదివారం ఉప్పల్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరిగిన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మౌలాలి చౌరస్తా నుండి ఉప్పల్‌కు కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. మౌలాలి, మల్కాజ్గిరి పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని సభా ప్రాంగణానికి చేరుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మౌలాలి 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, ఫెడరేషన్ ప్రెసిడెంట్ చుంకు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫారుక్ అలీ, మౌలాలి ఇంచార్జ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ సంతోషి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ జనరల్ సెక్రటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్, మంద భాస్కర్ మాదిగ, చందు, నర్సింగ్ రావు, గడ్డం సత్తన్న, ఎల్లం, నరసింహ, మల్లేష్, షకీల్, సిద్దిక్,



అజయ్, భీమ్రాజ్, రహీం భాయ్, సయ్యద్ యాకూబ్, శ్రీను, కుమార్, సాయి, లక్ష్మణ్, శివ, నాని, మహమూద, సునీత, అనిత, పద్మ పాల్గొన్నారు.

# తిమ్మాజిపేట మండల కేంద్రంలో ప్రజా పాలనా ప్రగతి నివేదిక బస్సుయాత్ర

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

తిమ్మాజిపేట విజన్ ఆంధ్ర జూన్ 11 గురువారం : నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో 2 రోజుల బస్సు యాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు తిమ్మాజిపేట మండల ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశం అని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ మల్లి రవి చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సుయాత్ర నాగర్ కర్నూల్ నియోజకవర్గం వద్ద ప్రారంభమై నేడు తిమాజీపేట మండలం కేంద్రంలో పర్యటించడం జరిగిందనీ, వందలాదిగా జనం ప్రచార రథానికి బస్సుయాత్రకు బ్రహ్మరథం పట్టడం జరిగిందని అన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కొరకు కాదు ప్రజా శ్రేయస్సు కొరకు నియోజకవర్గం ప్రజలు నన్ను ఒకసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి నన్ను అత్యంత ఉన్నత స్థాయిలో నిలబెట్టారు. దానికి నేను సర్వదా ఈ నియోజకవర్గానికి రుణపడి ఉంటారని నియోజకవర్గ అభివృద్ధిలో ముందు ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి ఎంతగానో తోడుపాటునందిస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అండగా నిలబడుతుందని తెలియజేస్తూ..మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వడ్డీ లేని రుణాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా భూమిలేని నిరుపేదలకు



రైతు ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు బోనస్ నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ ఉచిత సన్న బియ్యం పంపిణీ నాగర్ కర్నూల్ జిల్లాలో 550పడకల ఆసుపత్రి ఏర్పాటు, ఇలాంటి అనేక పథకాలను చేపట్టి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు ..

# ఈనెల 15వ తేదీ లోపల ఫోటో క్యాప్చరింగ్ చేయించుకోగలరు

**– మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్**

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 11, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ ప్రెస్ మీట్ నిర్వహించారు .... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పట్టణ నియోజకవర్గ మరియు జిల్లా ప్రజలకు విజ్ఞప్తిఏదైతే అదిలాబాద్ పట్టణంలో వృద్ధాప్య పెన్షన్ ,వికలాంగుల పెన్షన్ ,వితంతు పెన్షన్ ,ఒంటరి మహిళ పెన్షన్లలో ఫోటో క్యాప్చరింగ్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పెన్షన్ దారులు మీ యొక్క లైవ్ ఫోటో క్యాప్చరింగ్ మీ యొక్క వార్డ్ ఆఫీసర్ వద్ద గాని ,స్పెషల్ ఆఫీసర్ వద్ద గాని , ఆర్పీల వద్ద గాని లేదా మున్సిపల్ కార్యాలయంలో కానీ , డిఆర్డిఏ కార్యాలయంలో కానీ లైవ్ ఫోటో క్యాప్చరింగ్ ని తప్పనిసరిగా చేయించుకోవాలి. అదిలాబాద్ పట్టణంలో 13476 పెన్షన్లు ఉండగా అందులో ఫోటో క్యాప్చరింగ్ అయినవి 9451 ఇంకా సుమారు 4025 పెన్షన్ దారులు ఇప్పటివరకు ఫోటో క్యాప్చరింగ్ కార్యక్రమంలో పాల్గొనలేదు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఇబ్బంది ఏర్పడుతుంది. కాబట్టి తప్పనిసరిగా ప్రతి ఒక్క పెన్షన్ దారులు మీ యొక్క డిఆర్డిఏ కార్యాలయంలో గాని , మున్సిపల్ కార్యాలయంలో గాని , వాడు ఆఫీసర్ వద్ద గాని , మెప్మా అధికారుల వద్ద గాని ఆర్పీల వద్ద గాని తప్పనిసరిగా ఈనెల 15వ తేదీ లోపల



ఫోటో క్యాప్చరింగ్ చేయించుకోగలరని కోరుచున్నాము. అదేవిధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ూ×= ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమంలో ప్రజలందరూ తప్పనిసరిగా పాల్గొనాలని 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న మీ ఫ్యామిలీ మెంబర్స్ ఓటర్ డీటెయిల్స్ ను మీ వద్దకు వచ్చిన ఎనిమరేటర్స్ గాని , వాడు ఆఫీసర్లకు గాని , బిఎల్ఓ లకు గాని మీ యొక్క డీటెయిల్స్ ఇచ్చి ఎస్. ఐ ఆర్. ఫోటో ఓటర్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తెలపడం జరిగింది.

## అక్రమ టేకు రవాణా

### - వాహనంతో సహా దుంగలు స్వాధీనం

దేవీపట్నం అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను ఫారెస్ట్ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఓ మినీ ట్రక్కులో టేకు దుంగలను అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. వాహనం నిండా దుంగలు లోడ్ చేసి ఉన్నాయి, మరికొన్ని కింద పడి ఉన్నాయి. అధికారుల చర్యలుఫారెస్ట్ శాఖ అధికారులు వాహనంతో సహా మొత్తం టేకు దుంగలను సీజ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న టేకు విలువ లక్షల్లో ఉంటుందని అంచనా. అధికారుల హెచ్చరికటేకు వంటి విలువైన కలపను అక్రమంగా నరికివేత, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, భూ సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ యంత్రాంగం అత్యంత కీలకమని, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దేశిత గడువులోగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా 'భూ భారతి', సాదాబైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి



త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు. జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ-అటవీ శాఖల భూ సరిహద్దు వివాదాల పరిష్కారానికి రెండు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివాదాస్పద భూముల్లో వెంటనే జాయింట్ సర్వేలు నిర్వహించి, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే కమ్యూనిటీ సర్టిఫికెట్ల దరఖాస్తులను ఎలాంటి ఆలస్యం లేకుండా నిబంధనల మేరకు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్ఎస్ఆర్ ఎక్సెస్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులు, నిర్ణీత సమయంలోగా నివేదికలు సమర్పించని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చిత్రు, డీఆర్వో స్రవంతి, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఉట్నూర్ ఆర్డీవో మోహన్ సింగ్, కలెక్టరేట్ ఏఓ వర్ణ, సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## దుబ్బాకలో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి గడ్డం వివేక్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి11 జూన్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల అక్బర్ పేట-భూం పల్లి మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో దుబ్బాక నియోజకవర్గంలోనీ మండలాల సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...దుబ్బాక నియోజకవర్గం సంబంధించి దుబ్బాక, మీరుదొడ్డి, రాయపోల్, తోగుట, దౌల్తబాద్, అక్బర్ పేట భూశీ పల్లి మండలాలకు 594 లబ్ధిదారులకు 5కోట్ల 94 లక్షల 68వేల 904 రూపాయల కళ్యాణ లక్ష్మీ శాదిముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందిఈ కార్యక్రమంలో దుబ్బాక ఏం ఎల్ ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, గ్రంధాలయ చైర్మన్ చంద్రం, మున్సిపల్ చైర్మన్ శ్రీ రామ్ సంగీత రవీందర్, ఆర్డీఓ సదానందం, ఆయా మండలాల మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మంత్రి మాట్లాడుతూ. మా ప్రభుత్వం తెలిపిన 6 గ్యారెంటీ లను అమలుకు చేస్తుందని తెలిపారు. పెదవానికో ఇల్లు ఉండాలని ఆనాడు ఇందిరా గాంధీ చేపట్టిన గొప్ప కార్యక్రమం. సొంతింటి కళా నెరవేర్చడానికి జిల్లాలో దాదాపు 10వేల ఇండ్లు మంజూరు చెయ్యగా, 80 శాతం గ్రౌండింగ్ అయ్యాయని, 5వేలు ఇండ్లు స్లాప్ లు పడ్డాయని నిర్మాణం వేగంగా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఇండ్లు శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. ఇల్లు కట్టకున్నాక ఇంటి సభ్యుల సౌలభ్యం కోసం కరెంట్ కసం 200 యూనిట్లు గల లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు 158 కోట్ల రూపాయలు డిస్కొంట్ విద్యుత్ శాఖకు ప్రభుత్వం కట్టడం జరిగింది. మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కోసం జిల్లాలో ప్రయాణించిన



మహిళలకు గాను 300 కోట్ల రూపాయలు ఆర్టీసీ యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 45వేల పైగా మంజూరుతో పాటు కుటుంబ సభ్యుల చేరికలు సైతం చేశామని, అలాగే ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏ పథకం రావాలన్న ప్రతిదీ రేషన్ కార్డుతోనే ముడిపడూందని పెద్ద ఎత్తున రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10లక్షల భీమా కల్పించడం జరిగింది. కొత్త పింఛన్లు కోసం ఈ బడ్జెట్ లో కేటాయించడం జరిగిక్దని వాటిని కూడా తొందరలో ప్రజలకు అందిస్తామని తెలిపారు. స్కూల్ పిల్లలకు కొత్తగా బ్రేక్ ఫాస్ట్టథకం అమలుకు శ్రీకారం చుట్టమని ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుంది. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులు మొదలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు విద్యార్థులకు మంచి నైపుణ్యాలు తో ఉపాధి అందించడంజరుగుతుంది. రాష్ట్రం లో 56 కొత్త అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లనుసౌకర్యాలుమెరుగుపరుస్తూ ఒక సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ అందించి, రాష్ట్రంలోనే కాకుండా బయటి దేశాలకు సైతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కోసం మీ యొక్క స్కిల్, భాష ప్రతిదీ నేర్పించడంజరుగుతుందని తెలిపారు. ఈ సీజన్ లో వచ్చే దానికంటే 30 శాతం వరి ధాన్యం అధికంగా పండడం మూలంగా కొనుగోలు జాప్యం జరిగిందని ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యూరియా, డిఏపి కొరత లేదని అధునాతన యాప్ ద్వారా కొనుగోలు సులభంగా చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోడానికి సిద్ధంగా ఉందని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఏంఎల్ఏ మాట్లాడుతూ. దేశంలోనే గొప్ప కార్యక్రమం కళ్యాణలక్ష్మీశాదిముబారక్ చెక్కుల పంపిణీ దీనివల్ల లక్షలాదిమందికిలబ్దిపొందుతున్నారు. ఈనియోజకవర్గం పూర్తి వ్యవసాయ ఆధారిత కుటుంబాలు, దుబ్బాక నియోజకవర్గం లో ఎక్కువ మొత్తంలో వడ్లు పండాయనీ తెలిపారు. మల్లన్న సాగర్ లో మెయిన్ కెనాల్ పూర్తి, సబ్ కెనాల్ సంబంధించి భూ సేకరణకు సంబంధించినబకాయిలను విడుదల చెయ్యాలని, దుబ్బాక నియోజకవర్గం లో గో-డౌన్ నిర్మించుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ 27 ఎకరాలు కేటాయించామని వెంటనే శాంక్షన్ చేసి పనులు ప్రారంభించాలని మంత్రి నీ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి జూన్ 11 (విజన్ ఆంధ్ర):విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం రోజు కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరం నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, తరగతుల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదల తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల హాజరు పెంపు, ఫలితాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా రంగ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారుఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నారాయణ ఎంఈఓలు కోరుట్ల నరేష్ ,మల్లాపూర్ దామోదర్ రెడ్డి ,మెట్ పల్లి కనకతార , ఇబ్రహీంపట్నం మధు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ జంట హత్యల కేసులోనయవంచకురాలు మృతి

**- 24 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత**
**- ఈ కేసులో ఇద్దరి పోలీసులపై వేటు**
**- ఇద్దరు మహిళల దారుణ హత్య**
**- అప్ప తిరిగి ఇవ్వమని అడిగితే ప్రాణాలు తీశారు**
**- డబ్బులిస్తామని నమ్మించి రప్పించిన దుండగులు**
**- మొయినాబాద్, చేవెళ్ల ఫార్మ్‌హౌస్‌లలో ఘాతుకం**
**- హత్య చేసి మృతదేహాలను పూడ్చిపెట్టిన వైనం**

వికారాబాద్ : రికవరీ సొత్తులో చేతివటం తమ అవసరాల కోసం ఇద్దరి దగ్గరి బంధువుల వద్ద అప్పు తీసుకొని తిరిగి అప్పు తిరిగి ఇవ్వమని అడిగినందుకు నమ్మించి నయవంచనకు పాల్పడి ఇద్దరి మహిళలను దారుణ హత్య చేసిన ప్రధాన నిందితురాలు కరీమా బీ పోలీస్ కస్టడీలోయాసిడ్ తాగి 24 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరకు కన్నుమూశారు. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు పోలీసులపై ఇప్పటికే వేటు వేశారు. ఇదిలా ఉండగా ఆత్మహత్యకు పాల్పడిన కరిమాబి చావు బతుకుల్లో ఉండగా నిమ్స్ ఆస్పత్రిలో కూకట్ పల్లి మెట్రోపాలిటన్ జడ్జి ముందు మరణ వాంగ్మూలం రికార్డు చేయడం జరిగింది. ఈ మరణవాంగ్మూలంలో కరిమాబి తాను తప్పు చేశానని అందుకే ఇక బ్రతక కూడదని, దీంట్లో ఎవరి ఒత్తిడి లేదని జడ్జి ముందు పేర్కొన్నట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లా మొయినాబాదులో చోటుచేసుకుంది. తీవ్ర కలకలం రేపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాసింపూర్ గ్రామానికి చెందిన అబేదా బేగం(60) అంగన్వాడి ఆయాగా పని చేస్తూ ఈనెల 5 వ తేదీన ఇంటి నుండి అదృశ్యమైంది. ఎక్కడ ఆచూకీ లభించక పోవడంతో ఈనెల 10న బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా తాండూర్ పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన మహబూబ్ బి (58) ఈనెల 9వ తేదీన అదృశ్యమైంది. దీంతో వారి కుటుంబ సభ్యులు మహబూబ్ బీ తప్పిపోయిందని ఈనెల 10న యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేర్వేరు పోలీస్ స్టేషన్లో నమోదైన మిస్సింగ్ కేసుల దర్యాప్తు చేపట్టిన తాండూరు రూరల్ పోలీసులకు తాండూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలని లో నివసిస్తున్న భార్యాభర్తలు రెహమాన్ కరిమా బేగమ్ ల పై అనుమానం వచ్చింది. దీంతో తమదైన శైలిలో విచారించిన తాండూరు పోలీసులకు దిమ్మతిరిగే విషయాలు బయటపడ్డాయి. అప్పు తీసుకున్న ఇద్దరు భార్య భర్తలు రెహమాన్ (ఆటోడ్రైవర్) , కరీమా బేగం లు ముందు వేసుకున్న పథకం ప్రకారం మొయినాబాద్ ఫామ్ హౌస్ లో పనిచేస్తున్న తన బావమరిది తో కలిసి అప్పిచ్చిన ఇద్దరూ వేర్వేరు మహిళలను నమ్మించి పిలిపించి, మొయినాబాద్, చేవెళ్ల లోని వేర్వేరు ఫార్మ్‌హౌస్‌లలో దారుణంగా హత్య హత్య చేసి అక్కడే పూడ్చిపెట్టారు. ఈ జంట హత్యల కేసు రంగారెడ్డి జిల్లా పరిధిలో తీవ్ర కలకలం రేపింది. వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతానికి చెందిన ఇద్దరు వృద్ధ మహిళలకు (60 ఏళ్ల పైబడినవారు) కొంతకాలంగా కొందరితో ఫైనాన్స్ (డబ్బుల) వ్యవహారంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే బాధితులకు రావాల్సిన డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికిన నిందితులు, వారిని తాండూరు నుంచి ఇక్కడికి రప్పించారు. బాధితులు ఇక్కడికి చేరుకున్న తర్వాత నిందితులు వారిని విడివిడిగా తరలించారు. ఒక మహిళను మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఫార్మ్‌హౌస్‌లో, మరో మహిళను చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంకొక ఫార్మ్‌హౌస్‌లో కిరాతకంగా హత్య చేశారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు మృతదేహాలను ఆయా ఫార్మ్‌హౌస్‌లలోనే గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టారు. మొయినాబాద్ పరిధిలోని ఫార్మ్‌హౌస్ నుండి ఇప్పటికే ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చేవెళ్ల పరిధిలోని ఫార్మ్‌హౌస్‌లో పూడ్చిపెట్టిన మరో వృద్ధురాలి మృతదేహాన్ని వెలికితీసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. క్లూస్ టీమ్, టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా పోలీసులు కేసును వేగవంతం చేశారు. పోలీస్ అదుపులో ముగ్గురు నిందితులు ఉన్నారు. వారిలో రహిమాన్, మరో వ్యక్తి జైలు పాలయ్యారు

## జీహెచ్ఎంసిలో డీజిల్ దొంగలు

హైదరాబాద్ : జీహెచ్ఎంసీలో దొంగలు పడ్డారు. ఇంధనం పక్కదారి పట్టిస్తూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. కానీ, ఆ దొంగలు చిక్కరూ.. దొరకరు. ఎందుకంటే వారందరూ ఇంటి దొంగలే.. తోడు దొంగలే. నగరంలో చెత్త తరలింపు వాహనాలకు జీహెచ్ఎంసీ ఉచితంగా డీజిల్ సమకూరుస్తుంది. కొంత మంది సిబ్బంది ఇక్కడే చేతివాటం చూపుతున్నారు. ఈ డీజిల్ను పక్కదారి పట్టిస్తున్నారు. ఈ ఆరోపణలు చాలా కాలంగానే ఉన్నా.. చర్యలు మాత్రం లేవని కార్మికులు ఆరోపిస్తున్నారుచెత్త తరలింపు వాహనాల డీజిల్ ట్యాంక్ లోంచి గుట్టుగా డీజిల్ తీస్తున్న సిబ్బంది.. బహిరంగ మార్కెట్లో దాన్ని తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. చాదర్ ఘాట్ జైల్ గార్డెన్ ల్లో ఈ వ్యవహారం యథేచ్ఛగా సాగుతోంది. దీనిపై యూనియన్ నేతలు మండిపడుతున్నారు. జీహెచ్ఎంసీ (ఉఊఓఅ) చెత్త తరలింపు వాహనాలు, మరియు అధికారుల కార్ల డీజిల్ వినియోగంలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని చాదర్ ఘాట్ జైల్ గార్డెన్ డ్రైవర్స్.కార్మిక యూనియన్ నేతలు డిమాండ్ చేశారు వాహనాల రవాణా మరియు ఇంధన కేటాయింపుల్లో పారదర్శకత లోపించడం వల్ల ఈ అవినీతి జరుగుతోందని వారు విమర్శించారు. వాహనాలకు సమకూరుస్తున్న డీజిల్, దాని వినియోగంపై ఉన్నత స్థాయి ఆడిట్ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని రంగంలోకి దింపి సమగ్ర విచారణ జరిపితేనే ప్రజాధనం దుర్వినియోగం అరికట్టబడుతుందని తెలిపారు

## ఉద్యమకారుల భూపోరాటం పోస్టర్ ఆవిష్కరణ పాల్గొన్న కవిత

హైదరాబాద్ : బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఉద్యమకారుల భూపోరాటం పోస్టర్ ను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అవిష్కరించారు. కవిత మాట్లాడుతూ జులై 2న ఉప్పల్ భగాయత్ భూములు స్వాధీనం చేసుకుంటాం. ఉద్యమకారుల భూపోరాటానికి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలి. జులై 2న ఉప్పల్ భగాయత్ లో భూపోరాటం చేసి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల భూమి ఇచ్చే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి ఇస్తామన్న భూమి ఇవ్వాల్సిందే. మరో మారు కొంతమంది వ్యక్తులు, శక్తులు తెలంగాణవాదం మీద దాడి చేస్తూ తెలంగాణ స్ఫూర్తిని దెబ్బ తీసే కుట్ర చేస్తున్నారు. అందుకే వాళ్ల కుట్రలను తిప్పికొట్టేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం మనందరి చారిత్రక కర్తవ్యం. ఉద్యమకారులకు మంచి జరగాలని భావించే వాళ్లంతా పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. ముఖ్యంగా యువత, మహిళలు ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొనాలి. మీ భవిష్యత్ కోసం ఉద్యమకారులు వాళ్ల జీవితాలనే త్యాగం చేశారు. కనుక వారికి మంచి చేసే కార్యక్రమంలో మనమంతా పాల్గొనాలని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు

తిరుమల: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి పాదాల చెంత నిర్వహించే విజయోత్సవ సభలో సిఎం చంద్రబాబు భవిష్యత్ కార్యాచరణ ఖరారు చేస్తారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామివారిని పచ్చ కర్పూర హారతి వెలుగులో దర్శించుకున్న మంత్రికి ఆలయ అధికారులు దగ్గరుండి దర్శన ఏర్పాట్లను చేశారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ గురువారం రోజున కుటుంబ సభ్యులతో కలిసి స్వామి నిజరూప దర్శనం చేరుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు?ఎన్డీఏ ప్రభుత్వం పై స్వామి ఆశీస్సులు ఎప్పడు ఉండాలని స్వామిని ప్రశ్నించినట్టు తెలిపారు. ఎన్నో ఇబ్బందులతో ఉన్న ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వెయ్యాలి అంటే చంద్రబాబు అధికారంలోకి వస్తేనే జరుగుతుందని భావించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు,రైతాంగంకు మంచి ధరలు అందేలా కృషి చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ముఖ్యంగా తిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.

## తండ్రి ప్రాణాలు తీసిన నాటుకోడి కూర

జనగామ : నాటుకోడి విషయంలో తలెత్తిన గొడవ లో వ్యక్తి మృతి చెందాడు. కోడికూర ఘర్షణలో తండ్రిపై కొడుకు రోకలిబండతో దాడికి దిగాడు. తండ్రి రమేష్ తీవ్ర రక్తస్రావమై కింద పడిపోయాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలో ఘటన జరిగింది. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో నాటుకోడి తెచ్చి భార్యను కూర వండమని రైతు జంగిలి రమేష్ చెప్పాడు. రాత్రి అవుతుంది వద్దని భర్తకు భార్య నచ్చచెప్పింది. దాంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. తన తల్లిని ఎందుకు తిడుతున్నావని తండ్రిని కుమారుడు గణేష్ ప్రశ్నించాడు. నన్నే ప్రశ్నిస్తావా.. అంటూ కొడుకు గణేష్ ను చంపపై తండ్రి రమేష్ కొట్టాడు. క్షణికావేశానికి గురైన గణేష్ పక్కనే ఉన్న రోకలిబండతో తన తండ్రిపై తలపై దాడి చేసాడు. తీవ్ర రక్తస్రావమై కింద పడిపోయిన రమేష్ . ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## రైతన్నలారా ఇకనైనా మారండి

జమ్మికుంట : జమ్మికుంట కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి. రసాయన ఎరువుల ద్వారా పండిస్తున్న పంటలను కొని తినడమంటే పైసలిచ్చి రోగాలను కొని తెచ్చుకోవడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రైతులంతా రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి ప్రకృతి వ్యవసాయంపై ద్రుష్టి సారించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే పంటకు మద్దతు ధర రాదనే బాధ అక్కర్లేదన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేసిన రైతులు కోటీశ్వరులు అయ్యే అవకాశముందన్నారు. కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవు మళ్లించడమే ప్రధాని నరేంద్రమోదీ ధ్యేయమన్నారు. మోదీ 4400 రోజుల పాలన పూర్తి నేపథ్యంలో ఆయన స్పూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని క్రుషి విజా&ఝున కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భీమా సొమ్ము కోసం ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

కామారెడ్డి : భీమా సొమ్ము కోసం ఓ భార్య ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కెల్ గ్రామానికి చెందిన కంచర్ల రాజయ్య, రేణుక దంపతులు. రేణుక, గంగాశేఖర్ అనే వ్యక్తితో గత నాలుగేళ్లుగా వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్తను హత్య చేస్తే అడ్డు తొలగిపోతుందని, అలాగే భీమా డబ్బులు కూడా వస్తాయని ప్రియుడితో కలిసి పన్నాగం పన్నింది. పథకంలో భాగంగా మే 21వ తేదీన రాజయ్యకు మద్యం తాగించి, తిర్మన్ పల్లి శివారులో తలపై రాడ్తో కొట్టి హత్య చేసి రోడ్డు ప్రమాదంగా గంగాశేఖర్ చిత్రీకరించాడు. రాజయ్య పొలం పనులకు వెళుతుండగా గుర్తు తెలియని జంతువు అడ్డు రావడంతో, వాహనం అదుపుతప్పి కిందపడి మృతి చెందాడని భార్య రేణుక పోలీసులకు తెలిపింది. రేణుక తీరుపై అనుమానం వచ్చి విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. దీంతో ప్రియుడు గంగాశేఖర్, రేణుకను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : గోదాముల వద్ద లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులో ఉన్న లక్ష్మీ నరసింహ రైస్ మిల్ గోదామును ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి, అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదాం దగ్గర లారీలు ఎక్కువగా వేచి ఉన్న నేపథ్యంలో కొన్ని లారీలను ఇతర గోదాములకు డైవర్ట్ చేయాలని డిసిఎస్ఓ కు ఆదేశించారు. హమాలీలను ఎక్కువ మందిని సమీకరించి లారీలు ఎక్కువ రోజులు వేచి ఉండకుండా పని వేగంగా పూర్తి చేయాలన్నారు. డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మహిళా సంఘాల భవనాలకు శంకుస్థాపన.

**- గోవిందరావుపేట మండలంలో 6 భవనాలు**

**- మహిళా సాధికారతకు ప్రభుత్వ ప్రాధాన్యత: మంత్రి సీతక్క**



ములుగు జూన్11, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమాంజలి, కిరణాంజలి, ప్రేమాంజలి, కమలాంజలి, పుష్పాంజలి, గీతాంజలి అనే ఆరు గ్రామ సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ భవనాలు పూర్తయ్యాక మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు-రుణాల నిర్వహణకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని మంత్రి సీతక్క తెలిపారు.

# మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి - ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, జూన్ 11, (విజన్ ఆంధ): మౌలిక సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీవాసులతో కలిసి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ మంజు శంకర అపార్ట్మెంట్ లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్క రించాలని కోరారు. అలాగే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద హైట్ పెంచాలని, రోడ్డు మీద ఉన్న చెత్తను తొలగించేం దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, మీ కాలనీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీనిచ్చా రు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య జ్యోతి, వర్కింగ్ స్పెక్టర్ రజనీకాంత్, డివిజన్ అధ్య క్షుడు సత్యమూర్తి, రామకృ ష్ణ, సుబ్రమణ్యం, స్వామి, జయప్రకాష్, రత్నభూషణ్, లక్ష్మీ, శాంతమ్మ, శ్రీదేవి, జాన్సి,శ్రావణి, సంధ్య, రేణుకా,వరలక్ష్మి,మహాలక్ష్మి, అర్చన,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం గుట్టలు వద్దు.. పట్టణంలోనే కోర్టు కావాలి

**- జిల్లా కలెక్టర్‌కు బీజేపీ వినతి**



గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయాన్ని అనంతపురం గుట్టల వద్ద నిర్మించ కుండా, ప్రజలకు అంద ుబాటులో ఉండే గద్వాల పట్టణ సమీపంలో ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ,జిల్లా కోర్టు ప్రజలకు సులభంగా చేరుకునే ప్రాంతంలో ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదిత అనంతపురం గుట్టల ప్రాంతం పట్టణానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పాటు భూసమీకరణ, గుట్టల తొలగింపు, లెవెలింగ్ పనుల కోసం అదనంగా రూ 19 కోట్ల భారీ ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంది.ఈ నేపథ్యంలో జిల్లా కోర్టు నిర్మాణానికి ఆర్డీవో కార్యాలయం పరిసర ప్రాంతం లేదా కేఎల్ఐ అతిథి గృహం (గెస్ట్ హౌస్) సమీపంలోని ప్రభుత్వ స్థలం వంటి ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని బీజేపీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అది ప్రజా ప్రయోజనాలు, అందుబాటు, రక్షణ వంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని గద్వాల పట్టణ సమీపంలోనే ఏర్పాటు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,కౌన్సిలర్లు, బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, లాయర్లు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీతో సమావేశమైన వైయస్ అవినాష్ రెడ్డి



కడప, జూన్ 11 (విజన్ ఆంధ్ర) గత నెల కడప పట్టణంలో అల్మాస్ పేట నందు హిందూ ముస్లిం వర్గాల మధ్య జరిగిన అల్లర్ల ఘర్షణలో అరెస్ట్ అయిన వ్యక్తులు ఇంతవరకు విడుదల కాని వారి గురించి మాట్లాడేందుకు కడప పట్టణంలోని జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ కార్యాలయానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి కడప మాజీ మేయర్ సురేష్ బాబు తో కలిసి గురువారం ఉదయం మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు

# పనుల్లో వేగం పెంచాలి,నాణ్యత పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద చేపడుతున్న పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దమందడి మండలంలోని జంగమాయపల్లి అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ కోసం చేపడుతున్న ట్రెంచ్(కందకాల)ల తవ్వక పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు నమోదు, ట్రెంచ్‌ల తవ్వకాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి పనుల స్వరూపం, పని వేళలు, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనుల ప్రదేశాల్లో కార్మికులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు, ప్రథమ చికిత్స, నీడ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పామిరెడ్డిపల్లిలో రహదారి నిర్మాణ పనుల పరిశీలన**

పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో( పామిరెడ్డిపల్లి నుంచి బలిజపల్లి) ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు మరింత మంది కార్మికులను సమీకరించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కింద ఈ తరహా పనులను ఇతర



మండలాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల అమలుపై అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ, పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని, కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, మండల స్థాయి అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**- ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి పనిస్థలాల్లో కాదు - జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**- అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, స్వేచ్ఛాయుత బాల్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక అవగాహన వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ సునిత రెడ్డి మాట్లాడుతూ... "బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, వారి ఉజ్వల భవిష్యత్తును దోచుకునే ఒక పెద్ద సామాజిక దురాచారం. ప్రతి చిన్నారికి విద్యను అభ్యసిస్తూ ఆనందంగా ఎదిగే సంపూర్ణ హక్కు ఉంది. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి, వారిని తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి ప్రతి పౌరుడు ఒక బాధ్యతగా సహకరించాలి." బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే నిజమైన అభివృద్ధికి నాంది అని ఆమె స్పష్టం చేశారు. పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా అందరం బాధ్యతతో పనిచేస్తూ బాల్యాన్ని కాపాడుకుందామని ఆమె కోరారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, సఖి షెల్టర్ అడ్మినిస్ట్రేటర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాగుతో అధిక లాభాలు సాధించాలి

**- పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి**

**- మెగా రైతు మేళాలో మంత్రి సీతక్క.**





ములుగు జూన్ 11, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గోవిందరావుపేట:లి రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలని, పంటల మార్పిడి, సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి లిదనసరి అనసూయ సీతక్కలి పిలుపునిచ్చారు. గురువారం గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి లిమెగా రైతు మేళాలికు మంత్రి సీతక్క, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ లిజంగా రాఘవరెడ్డిలి, కలెక్టర్ లిబోర్ఖడే హేమంత్ సహదేవరావులి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతు అవగాహన సదస్సులో శాస్త్రవేత్తలు పంటల మార్పిడి, నూతన వంగడాలు, ఎరువుల వినియోగం తగ్గించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ సాగును ప్రోత్సహించాలన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లు విడుదల చేశామని, క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తుండటం సంతోషకరమన్నారు. తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం ఇచ్చే పంటగా రైతులు స్వీకరించాలని సూచించారు. పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉత్తమ రైతులను మంత్రి, ఆయిల్‌ఫెడ్ చైర్మన్, కలెక్టర్ సన్మానించారు. అనంతరం వ్యవసాయ స్టాల్స్ సందర్శించి నూతన వరి నాటు యంత్రాన్ని మంత్రి స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, వ్యవసాయ శాఖ అధికారి సురేష్, ఉద్యానవన అధికారి సంజీవరావు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**- వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలి**



కల్వకుర్తి జూన్ 11 (విజన్ ఆంధ్ర) : కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తి పారదర్శకతతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణాలకు అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట దేవ సహాయం, జనార్దన్ రెడ్డి, రత్నమాల, అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకేపీ, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# దుబాయ్‌లో టాక్సీ డ్రైవర్ ఉద్యోగాలకు అవకాశం.

**- ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో నియామకాలు**

**- జూన్ 28 వరకు దరఖాస్తుల స్వీకరణ**

కడప,జూన్ 11: (విజన్ ఆంధ్ర) విదేశాల్లో ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఞూఞూణఞ) శుభవార్త అందించింది. దుబాయ్ (యూఏఈ)లో టాక్సీ డ్రైవర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఏ. సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగాలకు 25 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులు. కనీసం పదో తరగతి (ూఞఞ) ఉత్తీర్ణతతో పాటు చెల్లుబాటు అయ్యే భారతీయ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులు నెలకు ాజుణ 4000 నుంచి ాజుణ 5000 వరకు సంపాదించే అవకాశం ఉందని పేర్కొన్నారు.యూఏఈ డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు వసతి సౌకర్యాన్ని సంస్థ కల్పించనుండగా, వీసా మరియు విమాన ప్రయాణ ఖర్చులను కూడా యాజమాన్యమే భరిస్తుందన్నారు. అభ్యర్థులు బయోడేటా, పాస్‌పోర్ట్ కాపీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హత ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌తో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల నమోదు చివరి తేదీ జూన్ 28 కాగా, ఇంటర్వ్యూలు జూన్ 29న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలు కడప నూతన కలెక్టరేట్‌లోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయం, ఎఫ్-6, ఓ బ్లాక్‌లో గల ఎంసీసీ కేంద్రంలో జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు : 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతకు ఆయన పిలుపునిచ్చారు.



హైదరాబాద్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ బేగంపేట్ లో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించిన మానకొండూర్ శాసనసభ్యుడు , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం చైర్మన్ డాక్టర్. కవంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాభినందనలు, శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలియజేసిన సీనియర్ రాజకీయ నాయకుడు మోత్కుపల్లి నర్సింలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఇతర నాయకులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు. ఈ సందర్భంగా తన పుట్టిన రోజు వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్. కవంపల్లి సత్యనారాయణ.

(ఆకెళ్ళ. విశ్వనాథ్ ).




రవీంద్రభారతి "పాల్కురికి సోమన్న మూల" వేదికపై తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 71 వ రోజు నిర్వహించిన బుడగజంగాల కథ ప్రదర్శన కార్యక్రమం ప్రేక్షకులను రసరమ్యంగా అలరించింది. బుధవారంనాడు బాగ్ అంబర్పేట్ కళ్ళెం అంజయ్య కళ్ళెం లక్ష్మమ్మ బృందం ప్రదర్శించిన 'ఆరె దొరల (కరిణికోట) కథ' ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వీరికి బాబయ్య, జనార్థన్ లు పాట,మాట, వాయిద్య సహకారం అందించారు.

( ఆకెళ్ళ.విశ్వనాథ్ ).

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల్ జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దినోత్సవంకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. యాక్సెస్ టు జస్టిస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు చిన్నమ్మ తామస్, డిసిపిఓ నరసింహ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎడ్విన్ థామస్, శ్రీలక్ష్మి, సోషల్ మొబిలైజర్స్ ధనలక్ష్మి, విజ్జులత, మద్దిలేటి పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తిని తగ్గించేందుకే ఫీల్ ద జైలు

**- జైలు మ్యూజియం సందర్శించిన వైఏసీ బృందం**



హైదరాబాద్, జూన్ 11 (విజన్ ఆంధ్ర ) : నేటి సమాజంలోని యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులలో నేరపూరితమైన ఆలోచనలు రాకుండా, మానవతా విలువలు గల సమాజాన్ని ఏర్పరిచేలా ఉండేందుకే ఫీల్ ద జైలు కార్యక్రమాన్ని ప్రారంభించామని చంచల్‌గూడ జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. గురువారం చంచల్‌గూడ జైలులోని జైలు మ్యూజియం, ఫీల్ ది జైలు కేంద్రాన్ని యూత్ ఫర్ యాంటీ కరప్షన్, ముందడుగు సంస్థలు సందర్శించాయి. బ్రిటిష్ కాలం నుంచి నిజాం కాలం వరకు ఉన్న జైలు నమూనాలు, అప్పటి శిక్షలు అద్భుతంగా అందరికి అర్థమయ్యే రీతిలో మ్యూజియంలో పొందబరిచారు. ఫీల్ ది జైలు కేంద్రంలో ఖైదీ జీవన విధానం, జైలు స్థితిగతులు, జైలు జీవితం ఏలా ఉంటుందనే విషయాలు అన్నితెలుసుకునే విధంగా ఉందని ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. నేటి విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు ఈ రెండింటిపై పూర్తి అవగాహన చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొన్నె దేవేందర్, కొమటి రమేష్‌బాబు, గీతా రెడ్డి, డా. స్నిగ్ధ, డా. శ్రీవాణి, ప్రగతి, గంగాధర్, ప్రశాంత్, నర్సింగం, అక్షయ్ కుమార్, గిరి పోతరాజు, వేణు, అద్వైత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

**- నిధులను సద్వినియోగం చేసుకుంటేనే అభివృద్ధి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుంటే వివిధ నిధులను సద్వినియోగం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను 16వ ఆర్థిక సంఘం నిధుల సద్వినియోగంకు రూపొందించాల్సిన జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్), బీపీడీపీ (బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్), డిపిడిపి (డిస్టిక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్)పై జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ లో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. గ్రామపంచాయతీలకు వివిధ పన్నుల ద్వారా వచ్చే జనరల్ ఫండ్ తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, దాతల విరాళాలతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పక్కా ప్రణాళిక రూపొందించుకుంటేనే ఆయా నిధులను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. గ్రామస్థాయిలో పనిచేసే సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర జిపిడిపి రూపొందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సబ్ కి యోజన, సబ్కా వికాస్ సైట్ లో జిపిడిపి వివరాలను ఈనెల 30వ తేదీలోగా అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. వివిధ జాతీయ పంచాయతీ అవార్డులను పొందేలా గ్రామపంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేసుకునేందుకు జిపిడిపి దోహదపడుతుందన్నారు. ఇటీవల జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీలు జాతీయ పురస్కారాలు పొందేందుకు నిర్దేశిత సూచీలో 90 మార్కులు సాధించి నామినేట్ కావడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులు జిపిడిపిల రూపకల్పనలో ఎంపీడీవోల సహకారం తీసుకోవాలని, వారి మార్గదర్శకత్వంలో ముందుకెళ్లాలన్నారు. అధికారుల అలసత్వంతో నిధులు వెనక్కి వెళితే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ వర్క్ షాప్ లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ శ్రీకాంత్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి మద్దతు

**- జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన సీనియర్ న్యాయవాదులు**



గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను పలువురు సీనియర్ న్యాయవాదులు, సామాజిక ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రతిపాదిత నూతన జిల్లా కోర్టు సముదాయం నిర్మాణంపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన స్థలంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన కోర్టు సముదాయం నిర్మాణం జిల్లాకు అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు సమర్పించిన వినతిపత్రంలో పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి ప్రతిపాదిత స్థలం పూర్తిగా ప్రభుత్వ భూమి కావడం వల్ల భూసేకరణ సమస్యలు ఉండవని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కోర్టుల విస్తరణ, న్యాయవాదుల ఛాంబర్లు, పార్కింగ్, లిటిగెంట్ సౌకర్యాలు, ఇతర అనుబంధ కార్యాలయాల ఏర్పాటుకు తగినంత స్థలం అందుబాటులో ఉందని తెలిపారు. గద్వాలఎర్రవల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయి ప్రభుత్వ సంస్థలను కూడా భవిష్యత్ అభివృద్ధి దృష్టితో ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. నూతన కోర్టు సముదాయం నిర్మాణం ద్వారా న్యాయవాదులు, కక్షిదారులు, ప్రభుత్వ శాఖలు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం నేటి అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, రాబోయే తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాలను సృష్టించడం కూడా. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం గద్వాల జిల్లా అభివృద్ధి చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం విస్తరిస్తున్న నేపథ్యంలో న్యూ గద్వాల ప్రాంతం భవిష్యత్‌లో పరిపాలన, విద్య, న్యాయం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారే అవకాశాలు ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఆధునిక సదుపాయాలతో కూడిన జిల్లా కోర్టు సముదాయం త్వరితగతిన నిర్మాణం పూర్తి కావాలని, ఇది కేవలం ఒక భవనం కాదు గద్వాల జిల్లా భవిష్యత్ అభివృద్ధికి పునాది రాయి అని వారు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి

**- జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకు**

**- టీడబ్ల్యూజేఎఫ్. జిల్లా కమిటీ వినతి**



గద్వాల జూన్ 11( విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాలలో ఫ్రీ విద్య కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్ ) జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బి.గిరిబాబు డిమాండ్ చేశారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మను కలిసి జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాలలో ఫ్రీ విద్య కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనేక మంది జర్నలిస్టులకు ఎలాంటి వేతనాలు లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక వారి పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేక పోతున్నారని, ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఫ్రీ విద్యను కల్పించాలని వారు విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, కార్యదర్శి నాగరాజు, మొహెద్. ముకుందరావు, మహేష్,కృష్ణ,బలరాం,పరమేశ్వర నాయుడు,విజయ్,సుదర్శన్ గౌడ్, వీరన్న,తీర్థ చారి,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉన్న మేజర్ గ్రామాలకు బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

**- ఆర్టీసీ సమ్మె కాలం హామీలను అమలు చేయాలి**

**- రీజినల్ మేనేజర్ పి సంతోష్ కుమార్ కి వినతి**

**- ఏఐటీయూసీ జాతీయ నేత సురవరం విజయలక్ష్మి**



గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : కర్నూలు నుంచి కంచుపాడు మీదుగా బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని, అలాగే జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా బస్సు సర్వీసులను నిలిపి వేసి ఉన్న మేజర్ గ్రామాలకు బస్సు సర్వీసులను పూనా ప్రారంభించాలని ప్రజలకు అందుబాటులో తేవాలని,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రథచక్రాలకు ఊపిరైన ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ప్రభుత్వంలో విలీనం, యూనియన్స్ పునరుద్ధరణ డిమాండ్ ను తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ జాతీయ నేత సురవరం విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఏఐటీయూసీ అనుబంధ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో మహబూబ్ నగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పి.సంతోష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సురవరం విజయలక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు రక్త మాంసంలను కరిగించి ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. లక్షలాదిమంది పేదలకు నిత్యం ఆర్టీసీ బస్సు ద్వారా గమ్యాలకు క్షేమంగా చేరవేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తిలోదక విధానాలతో నిత్యం కార్మికులు అనేక ఇబ్బందులకు, వేధింపులకు, పని భారలతో బస్సు స్టీరింగ్ పైన ఊపిరి వదులుతున్నారని వాపోయారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం కార్మికుల శ్రమ ఫలితమేనని అన్నారు. గత పాలకుల నియంతృత్వ పోకడలతో ఆర్టీసీ రంగంలో యూనియన్స్ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం, సమ్మె కాలంలో ప్రభుత్వం అంగీకరించిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,యూనియన్స్ పునరుద్ధరణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాట మారుస్తే ప్రభుత్వ మనగాడ సాధ్యం కాదని హితవు పలికారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనకే కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గద్వాల జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు, సిపిఐ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బి బాలకిష్,ఏఐటీయూసీ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి పి.సురేష్, సిపిఐ ఉండవల్లి మండలం కార్యదర్శి నాగార్జున,గద్వాల జిల్లా ఏఐటీయూసీ నాయకులు పాముల ఆంజనేయులు రైతు సంఘ్ అధ్యక్షుడు,మహిళా సంఘం నేత అరుణ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప దీక్షలో నెగ్గిన స్టూడెంట్స్!!

**- ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్టేట్ మార్క్స్**

**- ఎంపీసీలో 468, 467 మార్కులతో సంచలనం**

**- పిల్లల ఉజ్వల భవిష్యత్తు కళాశాల ఆస్తి**

**- డైరెక్టర్ అండ్ చైర్మన్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల**




పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 11 (విజన్ ఆంధ్ర): అక్షరాల వెనుక అలుపెరగని శ్రమ ఉంటే, ఆశయాల వెనుక అంకితభావం తోడైతే విజయం ఎంతటి మహోన్నత శిఖరాన్నైనా దాసోహం అంటుందని నిరూపిస్తూ, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభి మోగించి చరిత్రను తిరగరాసింది. ఓటమి అనేది ముగింపు కాదు, అది మరింత బలమైన పునరాగమనానికి పునాది అని చాటుతూ, నిన్నటి నిరాశను నేటి అద్భుత విజయాలుగా మార్చిన విద్యార్థుల కళ్లలోని ఆనందం, తల్లిదండ్రుల గుండెల్లోని గర్వం ఈ రోజు అక్షర రూపం దాల్చాయి. కేవలం మార్కుల వేటలోనే కాదు, ప్రతి విద్యార్థిలోని ఆత్మవిశ్వాసాన్ని మేల్కొలిపి, గురువు-శిష్యుల బంధానికి సరికొత్త అర్థాన్ని ఇస్తూ సాగిన ఈ ప్రయాణంలో రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో కళాశాల కీర్తి కిరీటం దిగంతాలకు వ్యాపించింది. ప్రతిభకు పేదరికం గానీ, కాలం గానీ అడ్డుకాదని నిరూపిస్తూ ఎంపిసి విభాగంలో వైశాలీ 468, ప్రేమ్ సాయి 467 మార్కులతో విద్యార్థులు సంచలనం సృష్టించగా, బైపిసి విభాగంలో 436, 430 మార్కులతో మెడికల్ కలల వైపు అడుగులు వేశారు, అలాగే సిఈసి విభాగంలో ఏకంగా 491 మార్కుల ప్రభంజనంతో వాణిజ్య రంగ శిఖరాన విజయపతాకాన్ని ఎగురవేశారు. శూన్యం నుంచి నక్షత్రాల వైపు సాగిన ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థిని ఒక విజేతగా తీర్చిదిద్దిన అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణ, రాత్రింబవళ్లు తమ పిల్లల భవిష్యత్తు కోసం తపించిన తల్లిదండ్రుల త్యాగాలు ఈ అద్భుత మార్కుల్లో ప్రతిబింబిస్తున్నాయి. ఈ చారిత్రాత్మక విజయం కేవలం ఒక విద్యాసంస్థ సాధించిన ఘనత మాత్రమే కాదు, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన యువతరం ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, సంక్షోభాన్ని సైతం సంకల్పంగా మార్చుకుని ఇంతటి అద్భుతమైన రాష్ట్రస్థాయి ర్యాంకులను సొంతం చేసుకున్న కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల నవతరం ఆశాకిరణాలకు, భవిష్యత్ విజేతలకు హృదయపూర్వక అభినందనల మందార మాలలు తెలిపారు డైరెక్టర్ అండ్ చైర్మన్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల, ప్రిన్సిపల్ వెంకన్న, కళాశాల లెక్చరర్లు.

# చట్టాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించం

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యుడు ధోని శ్రీనివాసమూర్తి**

**- విద్యాసంస్థలు, హాస్టళ్లలో పిల్లల రక్షణపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వర్క్ షాప్**




కడప,జూన్ 11 (విజన్ ఆంధ్ర)పిల్లల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలల చట్టాల అమలులో అలసత్వం వహిస్తే సహించబోమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యుడు ధోని శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, విద్యా హక్కు అమలు, బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల నియంత్రణ, పాఠశాలలు-హాస్టళ్లలో భద్రతా ప్రమాణాల అమలుపై జిల్లా స్థాయి వర్క్షాప్ మరియు సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (APSCPCR) సభ్యుడు ధోని శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పిల్లల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యా హక్కు చట్టం (RTE-2009), బాల్య వివాహాల నిరోధక చట్టం (PCMA-2006), పోక్సో చట్టం (POCSO-2012), జువెనైల్ జస్టిస్ చట్టం (JJ Act-2015) అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబందిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, పోక్సో చట్టం అమలు, పాఠశాల మానివేత పిల్లల పునఃప్రవేశం, బాలల పోషకాహారం, ఆరోగ్యం, బాలల సంరక్షణ సంస్థల పనితీరు, బాలల న్యాయ వ్యవస్థ అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, రక్షణ వంటి మౌలిక హక్కులను సమర్థవంతంగా అందించడంలో ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ఎంతో కీలకమని అన్నారు. ఒక జిల్లాలో పిల్లలు సురక్షితంగా, సంతోషంగా జీవిస్తే అదే ఆ జిల్లా అభివృద్ధికి ప్రధాన సూచికగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక సమస్యలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ, మండల, పట్టణ స్థాయిలో సమష్టి కృషి అవసరమని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.46 ప్రకారం జిల్లా స్థాయి అధికారులు ప్రతి నెల రెండు రోజులు ప్రభుత్వ హాస్టళ్లలో బస చేసి అక్కడి సౌకర్యాలు, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేపట్టాలని, ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల హాస్టళ్లలో సేవల నాణ్యత మరింత మెరుగు పడుతుందని తెలిపారు. బాలల రక్షణ విషయంలో ఎలాంటి రాజీకి తావు లేదని స్పష్టం చేశారు. బాలల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చినా వాటి అమలులో ఇంకా లోపాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, ఆరోగ్యకరమైన జీవనం అందించడం. మొత్తం సమాజానిదే బాధ్యత అని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం (RTE-2009) ప్రకారం పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య అందేలా ప్రతి విద్యాసంస్థ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం (PCMA-2006) అమలులో గ్రామస్థాయి నుంచి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక దురాచారమని పేర్కొన్నారు. అనుమానాస్పద ఘటనలపై వెంటనే స్పందించి నివారించాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. పోక్సో చట్టం (-2012) కింద నమోదయ్యే కేసుల్లో బాధిత చిన్నారులకు న్యాయం త్వరగా అందేలా అధికారులు, పోలీసులు, విద్యాసంస్థలయాజమాన్యాలు సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు సమర్థంగా పనిచేయాలని, విద్యార్థులకు 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' వంటి అంశాలపై నిరంతర అవగాహన కల్పించాలని తెలిపారు. ఇటీవలి కాలంలో పిల్లల్లో మాదకద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే కౌన్సెలింగ్ అందించాలని, పాఠశాలల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టళ్లలో విద్యార్థుల భద్రత అత్యంత కీలకమని, సీసీ కెమెరాలు, సందర్శకుల నమోదు వ్యవస్థ, భద్రతా సిబ్బంది, ఆరోగ్య పరీక్షలు, ఆహార నాణ్యత వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బాలలపై వేధింపులు, వివక్ష, నిర్లక్ష్యం వంటి ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి శాఖ బాలల సంక్షేమాన్ని ప్రధాన బాధ్యతగా భావించి పనిచేస్తేనే సురక్షితమైన, బాలల అనుకూల సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పిల్లలకు సురక్షితమైన, అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు, హాస్టల్ నిర్వాహకులు, తల్లిదండ్రులు మరియు సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. బాలల సమస్యలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత శాఖ జిల్లా అధికారి ఈ. రమాదేవి మాట్లాడుతూ బాలికలకు అందిస్తున్న పౌష్టికాహారం, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణ, పిల్లల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.ఆర్. సుభాష్ యాదవ్ వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, సేవలు మరియు అందుబాటులో ఉన్న వనరులపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్మిక శాఖ అధికారులు మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, ప్రతి బుధవారం అంతరశాఖల సమన్వయంతో తనిఖీలు చేపట్టి గుర్తించిన పిల్లలకు అవసరమైన పునరావాస, విద్యా సేవలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలల్లో బాలల రక్షణ, మానసిక-శారీరక వికాసం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించగా, అదనపు ఎస్పీ పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు నమోదయ్యే కేసుల్లో తక్షణ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సమావేశంలో బాలల సంక్షేమం, భద్రత, విద్యా హక్కుల అమలు, పాఠశాలలు మరియు హాస్టళ్లలో భద్రతా ప్రమాణాలు, మాదకద్రవ్యాల నివారణ చర్యలపై వివిధ శాఖల అధికారులు సమీక్ష నిర్వహించి, కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడి రమాదేవి, డీఈవో శంశుద్దీన్, ఎస్ఎస్ఏ ఏపీసీ అనురాధ, వైవియూ సైకాలజీ విభాగాధిపతి లు, డిసీపీవో విద్యాశాఖ, పోలీసు శాఖ, సామాజిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, బాలల న్యాయమండలి సభ్యులు,తదితర శాఖల అధికారులు, పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మారుమూల పల్లెలకూ ఆర్టీసీ సేవలను విస్తరించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**




నిజామాబాద్, జూన్ 11 :( విజన్ ఆంధ్ర) విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు రవాణా వసతి మెరుగుపర్చేందుకు వీలుగా మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలను విస్తరించాలని, ప్రజలు రాకపోకలు సాగించే రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు రావడాన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఐ.డీ.ఓ.సీలో ఆర్టీసీ అధికారులు, మండల పరిషత్ అధికారుల(ఎం.పీ.ఓ)తో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అవసరమైన మారుమూల గ్రామాలు, తండాల వివరాలను ఎం.పీ.ఓల ద్వారా సేకరించి, ఆ జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేయించారు. ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల రాకపోకలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపడం వల్ల అటు ప్రజలకు రవాణా సౌలభ్యం ఏర్పడడంతో పాటు ఆర్టీసీ సంస్థకు కూడా తగిన ఆదాయం సమకూరుతుందని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని, ఖరీఫ్ సీజన్ పంటలు విత్తుకునేందుకు రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల కోసం రాకపోకలు సాగిస్తారని, ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం రవాణా వసతిపై ఆధారపడతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలు, మారుమూల గ్రామాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని, అవసరమైన చోట ప్రయాణికులు, ప్రజల రద్దీని బట్టి బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఎం.పీ.ఓలు ప్రతిపాదించిన జాబితాను పరిశీలించి, అవసరం ఉన్న అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కొత్తగా ఏర్పడిన నివాస ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా వసతి ఉండాలన్నారు. ప్రతిపాదిత రూట్లలో వచ్చే సోమవారం నుండి ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని, పక్షం రోజుల తరువాత తాను మరోమారు సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం మూర్తి, డిప్యూటి ఆర్.ఎం మధుసూదన్, డిపో-1 మేనేజర్ ఆనంద్, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన ఏఎస్సై కుటుంబానికి విడో కార్పస్ ఫండ్ లక్ష చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పీ.




వనపర్తి జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో ): పోలీసు కుటుంబాలకు అన్ని వేళలా అండగా నిలుస్తామని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి స్పష్టం చేశారు. పోలీసు కుటుంబాల సంక్షేమమే పోలీసుశాఖ కర్తవ్యమని,పోలీసు కార్పస్ విడో ఫండ్ పోలీసు కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పిస్తూ, సంక్షేమానికి కొత్త వెలుగులు నింపుతోందని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి తెలిపారు. గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో, జనవరిలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా వనపర్తి జిల్లా పానుగల్ పోలీస్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తు మరణించిన రాందాస్ భార్య లావణ్యకు జిల్లా సునిత రెడ్డి పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద రూ. 1,00,000/- రూపాయల చెక్‌ను అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసుశాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన పోలీసు కుటుంబ సభ్యుల స్థితిగతులను తెలుసుకుని, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను ఆరా తీశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాల సంక్షేమం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, వారికి నిరంతరం సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ కూడా త్వరితగతిన అందేలా కృషి చేయాలని కార్యాలయ ఏ.ఓ. గారికి జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. కార్యక్రమంలో కార్యాలయం ఏ.ఓ., సునందన, సూపరింటెండెంట్ ఇంతియాజ్ , మరణించిన ఏఎస్సై,రాందాస్ గారి భార్య లావణ్య , కూతురు నిఖిత తదితరులు పాల్గొన్నారు. 3

# రామగుండంలో ఉచిత మెగా కోచింగ్!!

- ఫీజుల భారం లేకుండా.. ఎమ్మెల్యే, మేయర్ల అద్భుత వరం
- పిజెఆర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో... నిపుణులచే శిక్షణ
- జూన్ 25 లోపు దరఖాస్తు చేసుకోండి.. మీ ఉద్యోగ కలలను సాకారం చేసుకోండి
- మీడియా సమావేశంలో మేయర్ మహంకాళి స్వామి పిలుపు



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 11 (విజన్ ఆంధ్ర): స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనే ధ్యేయంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక సహకారంతో, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో నగర నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ విద్యాసంస్థ 'పిజెఆర్ కోచింగ్ సెంటర్' అధినేత జగదీశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో అత్యుత్తమ సబ్జెక్ట్ నిపుణులచే ఈ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో భారీగా ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకోలేని మధ్యతరగతి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మోడర్న్ పద్ధతుల్లో ఈ శిక్షణా తరగతులను డిజైన్ చేశారు. కానిస్టేబుల్, వీఆర్ఏ, వీఆర్వో, ఆర్.ఆర్.బి., టెట్ వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగపడనుంది. కన్నవారి కలలను సాకారం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా శ్రమిస్తున్న ప్రతి ఒక్క ప్రతిభావంతుడైన నిరుద్యోగికి ఈ కార్యక్రమం ఒక ఆశాదీపంగా నిలవనుంది. ఈ ఉచిత కోచింగ్ శిక్షణ పొందగోరు అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ 12వ తేదీ నుండి జూన్ 25వ తేదీ లోపు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరడమైనది. నిరుద్యోగ యువత ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాల సాధనలో భాగస్వాములు కావాలని స్థానిక మేయర్ మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.

# యూరియా కోసం ఇక క్యూలైన్లు అవసరం లేదు యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ హరిప్రియ



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి,జూన్ 11 (విజన్ ఆంధ్ర):వానాకాలం (ఖరీఫ్) సీజన్2026లో రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించిన "యూరియా బుకింగ్ యాప్"ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ గురువారం ప్రారంభించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (IDOC)లోని జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చేదని, ఇప్పుడు యాప్ ద్వారా జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న 250 అధీకృత ఎరువుల డీలర్ దుకాణాల్లో ఎక్కడైనా యూరియాను ముందుగానే బుక్ చేసుకుని పొందవచ్చని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ పనులకు అంతరాయం లేకుండా యూరియాను సులభంగా కొనుగోలు చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా కలుగుతుందని పేర్కొన్నారు. వానాకాలం సీజన్‌కు అవసరమైన మేర యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 14,759 యూరియా బ్యాగులు (664 మెట్రిక్ టన్నులు) యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అదనంగా మార్క్‌ఫెడ్‌లో 5,868 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాముల్లో 2,339 మెట్రిక్ టన్నులు, హోల్‌సేల్ డీలర్ల వద్ద 306 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 8,513 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. కౌలు రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ (ROFR) రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియాను పొందవచ్చని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పారదర్శకంగా సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ (టెక్నికల్) బి. మాధవి, వ్యవసాయ అధికారి (టెక్నికల్) ఎం.ఎ. బాసిత్ తదితర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం


## ప్రతి సోమవారం ప్రజావాణి, ఇతర రోజుల్లోనూ ప్రజలకు అందుబాటులో జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి,జూన్ 11,(విజన్ ఆంధ్ర) ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు పోలీసు సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్., కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర డీజీపీ శ్రీ సి.వి.ఆనంద్, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే "ప్రజావాణి" కార్యక్రమంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఎస్పీ గారు స్వయంగా ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను విని పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు. అదేవిధంగా ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా ఇతర పని దినాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఎస్పీ గారు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వీకరించనున్నారు. వ్యక్తిగత, సామాజిక, న్యాయపరమైన అంశాలు, ఫిర్యాదులు, వినతిపత్రాలు తదితర విషయాలను ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత పెరగడంతో పాటు పోలీసు శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేందుకు ఈ చర్య దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్., సూచించారు.

# సింగరేణి కార్మికుల ఆవేదనకు గులాబీ దళం...గళం!!

- చెమట చుక్కలకు న్యాయం కావాలి
- జీఎం కార్యాలయం ఎదుట గర్జించిన గులాబీ దండు
- కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్, టిబీజీకేఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో గురువారం గులాబీ శ్రేణులు భారీగా జీఎం కార్యాలయానికి తరలివెళ్లాయి. కార్మికుల ఆవేదనను, వారి కుటుంబాల బాధలను పాలకుల దృష్టికి తీసుకెళ్లాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సింగరేణిలో నెలకొన్న పలు కీలక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్వో టు జీఎంకి వినతిపత్రం అందజేశారు. కార్మికుల చెమటతో నడిచే సింగరేణిలో వారి హక్కులు కాలరాయబడటం బాధాకరమని చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఆయన హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయకపోతే ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల కన్నీటి గాథలకు ముగింపు పలకాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని తెలిపారు. కార్మికుల పోరాటాలకు బీఆర్ఎస్, టిబీజీకేఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తాయని, వారి హక్కుల కోసం చివరి వరకు పోరాడుతామని మీడియా సాక్షిగా ప్రకటించారు. ఈ కార్యక్రమం సింగరేణి కార్మిక లోకంలో మరోసారి పోరాట స్ఫూర్తిని రగిలించింది.

# లే అవుట్ ఓపెన్ స్పేస్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- బడులు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
- ప్రమాదాలు జరుగకుండా పాడుబడిన బావులను పూడ్చివేయించాలి
- ఎం.పీ.ఓలతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, జూన్ 11 (విజన్ ఆంధ్ర ) : లే అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్‌లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్‌లు, పార్కులు, ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు, స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు. పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు ఆస్కారం కల్పించినా సంబంధిత మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములు, తేళ్ళు, ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు, అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు. సర్పంచ్ లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే, తక్షణమే వాటిని పూడ్చివేయించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు, పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి 'ఇది మన హక్కు' వేదిక!!

- డిజిటల్ మీడియా రంగంలో మరో మైలురాయి
- అట్టహాసంగా 'ఇది మన హక్కు' 2వవార్షికోత్సవ వేడుకలు
- డిజిటల్ మీడియా సమాజంలో కీలక పాత్ర పోషించాలి
- మేయర్ మహంకాళి స్వామి



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 11 (విజన్ ఆంధ్ర): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజాపక్షాన నిలుస్తూ, నిరంతరం ప్రజల గొంతుకను వినిపిస్తున్న 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు నగరంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సమాజంలో డిజిటల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని, కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే 'ఇది మన హక్కు' పత్రిక ప్రజల హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని అభినందించారు. ముఖ్యంగా పత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ వడ్లకొండ వెన్నెల మహేందర్ పట్టుదలను, నిరంతర శ్రమను, సామాజిక బాధ్యతాయుతమైన ఆయన కృషిని ముఖ్య అతిథులు, వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, నిజాయితీ గల జర్నలిజానికి వెన్నెల మహేందర్ నిదర్శనంగా నిలిచారని మేయర్ ప్రశంసించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథి అయిన మేయర్ మహంకాళి స్వామికి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, ఘనంగా సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ మహాత్కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బొంతల రాజేష్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు గట్ల రమేష్, మేకల సమ్మయ్య యాదవ్, ధూళికట్ట సతీష్, మడిపెల్లి మల్లేష్ విజయ, కల్వల రంజిత్, మహమ్మద్ ఆసిఫ్ పాషా, బెంద్రం రాజి రెడ్డి, డేవిడ్ రాజ్, సిరి శెట్టి సతీష్, అభిలాష్, కటుకు ప్రవీణ్, అబ్బాస్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముచ్చకుర్తి రమేష్ తదితరులు పాల్గొని పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామగుండం ఎరువుల కర్మాగారం హెచ్ఆర్ మేనేజర్ ప్రతినిధి వెంకట్ రెడ్డి కూడా పాల్గొని సంస్థ తరుపున శుభాకాంక్షలు అందజేశారు. పత్రికా రంగంలో 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిరుపేదల, పీడితుల పక్షాన నిలవాలని అతిథులంతా ఆకాంక్షించారు. మొత్తానికి ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో అట్టహాసంగా ముగిసింది.

# పెంబి మండలం గ్రామాల అభివృద్ధికి చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా,జూన్ 11,(విజన్ ఆంధ్ర); పెంబి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాల కడెం మండలంలోని మిద్దెచింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అద్దాల తిమ్మాపూర్,తదితర గ్రామాల్లో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులు తొలగించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరిచేలా రెవెన్యూ భూమిలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చొరవ చూపుతామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణా కల్పించేందుకు అవసరమైన చోట ఐరన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలిగించాలని చెప్పారు. ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివరించారు. ఎఎన్ఎం, ఆశాలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిరంతరం పరిశుద్ధ్య పనులు కొనసాగించాలన్నారు. కోలం గూడాలో మొక్కలు నాటారు. అక్కడ నుంచి రోడ్డు సౌకర్యం లేని పలు గ్రామాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులతో కలిసి బైక్ పై పలు గ్రామాలు తిరిగారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. టవర్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన గ్రామ రైతు చిన్నయ్యను అభినందించారు. స్థలాన్ని వెంటనే బిఎస్ఎన్ఎల్ కు అప్పగించి, పనులు ప్రారంభం చేయించి, గ్రామస్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు తీరుస్తామన్నారు. రాళ్ళవాగు పై ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**అధికారుల సమన్వయంతో ప్రజల సమస్యలు దూరం చేయాలి:**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

పెంబి, కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి, కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల



కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు కర్మాగార నిర్మాణ పనులకు రంగం సిద్ధం

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన



జమ్మలమడుగు,జూన్ 11 (విజన్ ఆంధ్ర) సీమవాసుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి జిల్లాలో అతి త్వరలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని సున్నపురాళ్ళ పల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉక్కుకర్మాగారం శిలాఫలకం వేసిన ప్రాంతాన్ని.గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, ఆ కంపెనీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో 3500 ఎకరాల్లో రూ.8,800 కోట్లతో 30 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులకు మూడేళ్ల క్రితం శిలాఫలకం వేయడం జరిగింది. అయితే. ఈ కర్మాగార నిర్మాణం తొలిదశ కూడా ప్రారంభం కాకపోవడంతో.ఈ ప్రాంతవాసుల కలను సాకారం చేసే దిశగా త్వరలో పరిశ్రమ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో.రాష్ట్రంలో దేదీప్యమానంగా వెలుగులు నింపే ప్రయత్నం జరుగుతోందని, అందులో భాగంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డితో కలిసి జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ప్రతినిధులతో కలిసి సున్నపురాళ్ల పల్లె సమీపంలో శిలాఫలకం వేసిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.గతంలో జిందాల్ గ్రూపు సంస్థకు గత ప్రభుత్వం దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన భూములను కేటాయింపు, ఒప్పందాలు, ప్రస్తుత పరిస్థితులు, పరిశ్రమ నిర్మాణానికి కావాల్సిన అనుకులతలు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మొదలైన అంశాలపై కంపెనీ ప్రతినిధులతో చర్చించడం జరిగిందన్నారు.కాగా.అతి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే దిశగా ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత సన్నాహక ఏర్పాట్లలో భాగంగా.ముఖ్యమంత్రి రాక కోసం ప్లాంట్ సైట్ ప్రాంతంలో ఉన్న రెండు హెలిపాడ్ల స్థితిగతులను, మిగతా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే, జేఎస్ డబ్ల్యూ ప్రతినిధులతో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ కర్మాగారం నిర్మాణం కార్యరూపం దాల్చితే జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వడం, వేలాది మంది యువతకు మెండైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ప్లాంట్ యాజమాన్యంతో కలిసి. కర్మాగారం కోసం భూములు ఇచ్చిన సున్నపురాళ్ళపల్లె, సిరిగాపల్లె, పెద్దలూరు గ్రామ రైతులతో స్థానిక రైతులతో.. జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం స్థానిక గ్రామస్థులకు న్యాయపరమైన నిర్ణయాలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా లబ్ధిచేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్డబ్ల్యూ స్టీల్స్ ప్లాంట్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పూరి, బిజినెస్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ బేడీ, టెక్నికల్ హెడ్ పురుషోత్తం ప్రసాద్, లైజనింగ్ కార్పోరేట్ హెడ్ కనకరావు, హెచ్ఆర్ హెడ్ ఏ. సుదర్శన్, ప్రాజెక్టు హెడ్ షేక్ నూరుల్, ఇంచార్జి ఆర్డీవో చిన్నయ్య, ఎపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 112కు ఒక కాల్ తో ... కిడ్నాపర్ల చెర నుంచి ప్రాణాలను కాపాడిన కొత్తకోట ఎస్సై శివానందంగౌడ్

- 112కు కాల్.. మెరుపువేగంతో స్పందించిన కొత్తకోట పోలీసులు
- ఒక ఫోన్ కాల్ ఒక ప్రాణం రక్షణ“ కొత్తకోట పోలీసుల సాహసోపేత చర్య“
- కొత్తకోట పోలీసుల మెరుపు చర్యలు - గంటల వ్యవధిలోనే సురక్షిత రక్షణ
- సమయస్ఫూర్తి, అప్రమత్తత, వృత్తి నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచిన కొత్తకోట పోలీసులు



కొత్తకోట జూన్ -11 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లో ఈరోజు ఉదయం సుమారు 9:30 గంటలకు కిడ్నాప్‌కు గురైన వెంకట కృష్ణారెడ్డి, అపహరణదారుల చెరలో ఉండగానే అత్యవసర సేవల నంబర్ 112కు కాల్ చేసి తన ప్రాణాపాయ పరిస్థితిని తెలియజేశారు. తాను కొత్తకోట పరిసర ప్రాంతంలో ఉన్నట్లు అందించిన సమాచారం పోలీసులకు కీలకంగా మారింది. సమాచారం అందుకున్న వెంటనే కొత్తకోట ఎస్సై, శివానందం గౌడ్ అప్రమత్తమై ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ప్రారంభించారు. ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావిస్తూ వేగవంతంగా స్పందించిన పోలీసులు అత్యంత చాకచక్యంగా ఆపరేషన్ నిర్వహించి, కిడ్నాపర్ల చెరలో ఉన్న వెంకట కృష్ణారెడ్డిని సురక్షితంగా రక్షించారు. బాధితుడి నుంచి అందిన అత్యవసర సమాచారాన్ని విశ్లేషించి, అన్ని కోణాల్లో అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు తక్కువ సమయంలోనే బాధితుడి ఆచూకీని గుర్తించారు. పోలీసుల ఒత్తిడిని తట్టుకోలేక కిడ్నాపర్లు విఫలమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో 112 సేవల ప్రాముఖ్యతను ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఒక ఫోన్ కాల్‌తోనే పోలీసు యంత్రాంగం స్పందించి బాధితుడిని క్షేమంగా రక్షించడం విశేషం. సమయానికి స్పందించి, అత్యంత వృత్తిపరంగా వ్యవహరించి బాధితుడి ప్రాణాలను కాపాడిన కొత్తకోట పోలీసుల పనితీరును ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 112కు సమాచారం అందించాలని, ప్రతి సమాచారాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని స్పందిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## 1000 కి.మీ సైకిల్ యాత్రకు గుర్తింపుగా ఓరగంటి రంజిత్‌కు ఇండియన్ వరల్డ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్



ఆసిఫాబాద్ జూన్ 11 (విజన్ ఆంధ్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా 13 జిల్లాల మీదుగా 17 రోజుల పాటు నిర్వహించిన 1000 కి.మీ సైకిల్ యాత్రకు గుర్తింపుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలం, గోలేటి గ్రామానికి చెందిన వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఓరగంటి రంజిత్ కుమార్ కు ఇండియన్ వరల్డ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థల నుంచి సర్టిఫికెట్లు లభించాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, IPS రంజిత్‌కు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం 1000 కి.మీ సైకిల్ యాత్ర చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. రంజిత్ సాధించిన ఈ గుర్తింపు జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. ఓరగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా వైబ్రెంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఆధ్వర్యంలో ఈ సైకిల్ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు 17 రోజుల పాటు 1000 కి.మీ ప్రయాణిస్తూ విద్యార్థులు, యువత మరియు ప్రజల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించామని చెప్పారు. ఈ యాత్రకు లభించిన ఇండియన్ వరల్డ్ రికార్డ్ మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విద్యార్థులు, యువత మరియు ప్రజల్లో అవగాహన, చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలు విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పోలీసు శాఖ, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి, కిరణ్, రాజన్న, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురం జిపి నిధుల డ్రా సక్రమమే..

- తీర్మానాలు ఎంబీలు నోట్ ఫైల్స్ మేరకే నిధులు విడుదల
- ఎంపివో బానోతు పద్మ వివరణ



నెల్లికుదురు. జూన్ 11 విజన్ ఆంధ్ర: మండలంలోని సీతారామపురం గ్రామపంచాయతీలో సర్పంచి రూ.4 లక్షల 17 వేలు నిధులు డ్రా చేయడం నిబంధనల మేరకు సక్రమమేనని ఎంపీ ఓ బానోతు పద్మ తెలిపారు. పనులేవీ చేయకుండానే అక్రమంగా డ్రా చేశారనే ఆరోపణలపై విలేకరులు గురువారం లేవనెత్తిన అంశాలపై ఎంపీవో బానోతు పద్మ స్పందించి వివరణ ఇచ్చారు. సీతారామపురం గ్రామపంచాయతీలో స్ట్రీట్ లైట్లు, మట్టి రోడ్లు, రోడ్లకు మట్టి పోయడం సంబంధించిన గ్రామపంచాయతీ పాలకమండలి తీర్మానాలు, సంబంధిత ఎంబీ రికార్డులు, నోట్ ఫైల్స్ ఆధారంగానే నిధుల డ్రాకు అనుమతించినట్లు ఎంపీవో పద్మ తెలిపారు. సంబంధిత పనులు ఏమి చేయకుండానే నిధులు విడుదల చేశారని కొందరు బలంగా ఆరోపణలు చేస్తున్నారని ఎంపీవో దృష్టికి తేగా ఆరోపణలు చేస్తున్న మాట నిజమేనన్నారు. సీతారామపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త బొలగం చంద్రారెడ్డి జిపి నిధులు ఎలా విడుదల చేశారని తనను అడిగినట్లు ఎంపీ ఓ వివరించారు. మాజీ సర్పంచ్ కి గతంలో చేసిన పనులకు బిల్స్ రావలసిందని తన దృష్టికి గురువారం తీసుకువచ్చారన్నారు. జిపి నిధులు తీర్మానాలు ఉపసర్పంచ్ సంతకం పంచాయతీ కార్యదర్శి సంతకాలు నోట్ ఫైల్స్ ఆధారంగానే నిధుల విడుదలకు అనుమతించినట్లు తెలిపారు. తనకు తెలిసినంతవరకు అక్రమాలేవీ కనిపించడం లేదని చెప్పారు.

## బదిలీపై వెళ్తున్న హెచ్ ఈ కేశవులకు ఘన సన్మానం

విజన్ ఆంధ్ర జూన్ 10 వీపనగండ్ల. : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రిలో హెచ్ ఈగ విధులు నిర్వహిస్తూ నాగర్ కర్నూలు జిల్లా డిఎంహెచ్ ఓ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న హెచ్ ఈ కేశవులు ను జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ వైద్య సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలను, జాతీయ ఆరోగ్య పథకాలను , అమలు చేయడంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విజన్ ఆంధ్ర జూన్ 10 వీపనగండ్ల. : సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ మండల వైద్య వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల వైద్య సిబ్బందికి సమీక్ష నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. గ్రామాలలో, ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా, అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హిమవర్ధన్, కరుణ శ్రీ, భాగ్యశ్రీ, కవిత, పి హెచ్ ఎన్ సునంద, హెచ్ ఈ కేశవులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అడవిలో తగ్గుతున్న ఆయుధాల చప్పుడు

## - తుపాకీ నీడల నుంచి జనజీవన స్రవంతిలో ఉపాధి వైపు

**చర్ల, జూన్ 11 (విజన్ ఆంధ్ర):** ఒకప్పుడు తెలంగాణ గడ్డపై విప్లవ నినాదాలతో దద్దరిల్లిన అడవులు, నేడు నిశ్శబ్దాన్ని ఆహ్వానిస్తున్నాయి, దశాబ్దాల పాటు భయం, హింస, ఆదర్శాల మధ్య ఊగిసలాడిన మావోయిస్టు ఉద్యమం, ఇప్పుడు తన చివరి అంకానికి చేరుకుంది, తుపాకీని వదిలి కలం పట్టడానికి, అడవిని వీడి కుటుంబంతో కలిసి జీవించడానికి మాజీ మావోయిస్టు లు చూపుతున్న ఆసక్తి, మారుతున్న సామాజిక దృక్పథానికి నిదర్శనం.




### ప్రభుత్వ మానవీయ హస్తం

లొంగిపోతున్న మావోయిస్టులను కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిని సమాజంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తోంది, అడవిలో ప్రాణ భయంతో గడిపిన వారికి, ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక భరోసా, ఇళ్ల స్థలాలు మరియు జీవనోపాధి అవకాశాలు కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నాయి, హింస ద్వారా కాకుండా, రాజ్యాంగ పరిధిలో సమస్యల పరిష్కారం సాధ్యమని గుర్తించిన యువత, విద్యావకాశాలను అందిపుచ్చుకుంటూ ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు.

### ఆపరేషన్ కగార్ తో కదిలిపోయిన పునాదులు

దండకారణ్యం కేంద్రంగా సాగుతున్న 'ఆపరేషన్ కగార్' మావోయిస్టుల నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసింది. అత్యాధునిక నిఘా వ్యవస్థ, వ్యూహాత్మక గస్తీ వల్ల అడవిలో వారికి కనీస రక్షణ కరువైంది, ముఖ్యంగా, వరుస ఎదురుకాల్పులు, కీలక నేతల మరణాలు మరియు అనారోగ్య సమస్యల వల్ల వయసు పైబడిన సీనియర్ క్యాడర్ తీవ్ర నిరాశలోకి జారుకుంది, ఆదర్శాల కోసం అడవికి వెళ్లిన యువత సైతం, ప్రస్తుతం ఉన్న




పరిస్థితుల్లో హింస కంటే ప్రశాంతమైన జీవనమే ఉత్తమమని భావించి స్వచ్ఛందంగా లొంగుబాటు ఉపాధికి ఒక మార్గం అయింది.

### తెలంగాణలో ఆఖరి అధ్యాయం

ఒకప్పుడు ఉద్యమానికి ఆయువుపట్టుగా ఉన్న తెలంగాణలో ఇప్పుడు మావోయిజం దాదాపు కనుమరుగైందనే చెప్పవచ్చు, గూఢచర్య వ్యవస్థ బలోపేతం కావడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో మావోయిస్టులకు ప్రజా మద్దతు కరువైంది, దట్టమైన అటవీ మార్గంలో సైతం నిఘా వ్యవస్థ సంపూర్ణంగా పని చేస్తూ మావోల కదలికలను పసిగట్టేస్తుంది దీంతో చేసేది లేక లొంగుబాటే బాటగా మారింది

పోలీస్ వర్గాల సమాచారం మేరకు, ఒకప్పుడు తెలంగాణ అడవులను శాసించిన కీలక కేడర్‌లో, ప్రస్తుతం వేళ్లపై లెక్కపెట్టగలిగే అతి తక్కువ సంఖ్యలో మాత్రమే అగ్రనేతలు మిగిలి ఉన్నారు, వీరిలో చాలామంది తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, వయసు రీత్యా పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనలేకపోతున్నట్లు తెలుస్తోంది. అత్యంత కీలకమైన ఈ చివరి ఇద్దరు నేతలు కూడా లొంగిపోవడమో లేదా పూర్తిగా కనుమరుగవ్వడమో జరిగితే, దశాబ్దాల తెలంగాణ నక్సలిజం చరిత్రలో ఆ అధ్యాయం శాశ్వతంగా ముగిసినట్లే.

తుపాకీ పట్టిన చేతులు నేడు కలం పడుతుండటం, అడవిని వీడి జనజీవన స్రవంతిలోకి వస్తుండటం సమాజంలో వస్తున్న మార్పుకు నిదర్శనం. అజ్ఞాతవాసం వీడి వస్తున్న ఈ 'అన్నలను' సమాజం సాదరంగా ఆహ్వానిస్తోంది, హింస లేని ప్రశాంత జీవనం వైపు వారు చేస్తున్న ప్రయాణం, తెలంగాణలో కొత్త శకానికి నాంది పలుకుతోంది.



లొంగిపోయిన మావోయిస్టుల చేతిలో రాజ్యాంగం (ఫైల్ ఫోటో)

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

- ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్11 :** ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## హామీలు నెరవేర్చలేక కేంద్రంపై నిందలా

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ డికె అరుణ



మహబూబ్‌నగర్,జూన్11 : రాష్ట్ర ప్రభుత్వం పనులు చేయలేక కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. గురువారం మక్తల్‌లో ఎంపీ డీకే అరుణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రహదార్లు, అంగన్వాడీ కేంద్రాలు, భవనాలు, బాలింతలకు, గర్భిణీలకు కేంద్ర ప్రభుత్వమే పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో ఏ ఒక్క పెండింగ్ పనులు చేయలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రాంతాల మధ్య విద్వేషాలు, సెంటిమెంట్‌తో మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరొక్కసారి గారడి మాటలతో అబద్ధం చెప్పి అధికారంలో వచ్చాడని మండిపడ్డారు. రెండు తులాల బంగారం, మహిళలకు రూ.2 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదంటూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చేసిన అభివృద్ధి ఏమిటని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అప్పు ఎంతో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడంగల్‌లో రోడ్లు వేస్తే సరిపోదని.. రాష్ట్రమంతా వేయాలన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఇంటి జాగా లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు ఇస్తామన్న హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. దేశంలో అధిక కాలం ప్రధాన మంత్రి పదవి చేపట్టి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారన్నారు. దేశాన్ని అన్ని రకాలుగా బీజేపీ అభివృద్ధి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే దేశ ప్రజలు మూడోసారి బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టారని డీకే అరుణ చెప్పారు.

## బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభించిన బాజిరెడ్డి

నిజామాబాద్,జూన్11 : బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంలో గురువారం బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ కార్యక్రమానికి సభ్యత నమోదు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి వీజీ గౌడ్, బాన్సువాడ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి తోట ఆగయ్య పాల్గొన్నారు. కాగా రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాలకు సంబంధించిన గులాబీ పార్టీ కార్యకర్తలతో ఈ సమావేశం నిర్వహించారు.

## త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 11, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రం లోని కేఆర్కే కాలనీలో లబ్ధిదారుల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్లకు సంబంధించిన విద్యుత్, త్రాగునీరు, శానిటేషన్, ఇతర పెండింగ్ పనులన్నింటినీ వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ స్థానిక గాంధీ పార్క్‌ను సందర్శించి, పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్‌లో నిర్మిస్తున్న 7 ఫామ్ పాండ్స్, 5 బోర్ వేల్ రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీటితో పాటు పిల్లలను ఆకట్టుకునే చిల్డ్రన్ ట్రైన్, పార్క్‌లోని ఇతర మరమ్మతు పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ రాజు, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ శ్రీనివాస్‌లతో పాటు ఇంజనీరింగ్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల. అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతం

గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర) : టీజీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మ్యాజిక్ ప్లస్ ఇండియా కంపెనీ సహకారంతో విజయవంతంగా ముగిసిందని టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమం టిజిబిసి స్టడీ సర్కిల్ నందు నిర్వహించగా ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ప్రసంగించారు . జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యర్థులు విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు నిరుద్యోగ యువత బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబి సి డి ఓ అక్బర్ భాషా, స్థానిక నాయకులు, ఎంబీసీ ఎండి షరీఫ్, బీసీ స్టడీ సర్కిల్ శిక్షణ పొందే అభ్యర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.